
ఈనాడు
నల్గొండ

శుక్రవారం 11 ఆగస్టు 2017 16 పేజీలు

సర్వర్ ఆగి.. సర్వమాగి



పురపాలికల వారీగా..

పురపాలిక	పెండింగ్ దరఖాస్తులు
నల్గొండ	155
మిర్యాలగూడ	42
సూర్యాపేట	53
కోదాడ	86
భువనగిరి	49
మొత్తం:	385

నల్గొండ పురపాలిక, న్యూస్‌టుడే

ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని పురపాలిక, నగర పంచాయతీల్లో భవన నిర్మాణాల అనుమతులకు బ్రేకులు పడ్డాయి. సర్వర్ మోరాయించడంతో నెల రోజులుగా ఆన్‌లైన్ సేవలు స్తంభించాయి. భవన నిర్మాణాల అనుమతులకు చేసిన దరఖాస్తులు రోజురోజుకు పేరుకుపోతున్నాయి. ఇళ్ల నిర్మాణాల అనుమతుల్లో అవినీతి, అక్రమాలను నిలువరించి పారదర్శక పాలన అందించేందుకు ప్రభుత్వం పురపాలికల్లో ఈజీ ఆన్ డూయింగ్ పద్ధతిని తెరపైకి తెచ్చింది. అయినా ప్రయోజనం లేకుండా పోతోంది. ఏదోఒక కారణంగా ప్రజలు నిరీక్షించాల్సి వస్తోంది. హెచ్‌ఎండీఏలో ఏర్పాటుచేసిన ఒకే సర్వర్‌లో ప్రభుత్వశాఖలతోపాటు 72 పురపాలికలు, నగర పంచాయతీలకు సంబంధించిన అనేక సాఫ్ట్‌వేర్లను అనుసంధానించడంతో, భారం పెరిగి సర్వర్ డౌన్ అయిందని అధికారులు చెబుతున్నారు. పురపాలికలకు కొత్త సర్వరు ఏర్పాటు చేసే వరకు సమస్య తీరే అవకాశం లేదు.

ఏన్నాళ్లీ నిరీక్షణ

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నా సకాలంలో భవన నిర్మాణాలకు అనుమతులు రాకపోవడంతో దరఖాస్తుదారులు పుర కార్యాలయాల చుట్టూ నెల రోజులుగా ప్రదక్షిణ చేస్తున్నారు. మరోపక్క ప్రభుత్వ అనుమతి పొందిన లైసెన్స్ ఇంజినీర్లు భవన


(మిగతా 7లో)

సర్వర్ మొరాయిస్తోంది

రాజేంద్రకుమార్, కమిషనర్, నల్గొండ

భవన నిర్మాణాల అనుమతులు మంజూరులో జాప్యం నెలకొన్న మాట వాస్తవమే. రాష్ట్రవ్యాప్తంగా ఒకే సర్వరు ఉండటంతో దానిపై భారం పడి ఆన్‌లైన్ సేవలు స్తంభించాయి. పురపాలికల్లో నెలకొన్న సమస్యను రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయాం. పురపాలికలకు కొత్తగా సర్వరు ఏర్పాటుచేస్తున్నట్లు ఉన్నతాధికారులు తెలిపారు. త్వరలోనే సమస్య పరిష్కారమయ్యే అవకాశం ఉంది.

అడ్డగూడూరులో కురిసిన వర్షానికి పంటచేల మీదుగా వెళ్తున్న వరదనీరు



ఆరుతడికి ఆయుష్షు


- కురుస్తున్న వర్షాలతో జీవం పోసుకున్న పంటలు
- పొలాల్లో నీరు నిల్వకుండా చూసుకోవాలంటున్న శాస్త్రవేత్తలు

నల్గొండ (వ్యవసాయం) – న్యూస్‌టుడే

జిల్లా	సాధారణ సాగు (హెక్టార్లు)	సాగు (హెక్టార్లు)	శాతం
నల్గొండ	3,13,625	2.20,000	105
యాదాద్రి భువనగిరి	1,04,898	90,224	86
సూర్యాపేట	1,47,561	70,400	48

వర్షం పడక ఆందోళనలో ఉన్న రైతులు ఊరట చెందారు. నేల వాలిన మొక్కలు రెండు రోజుల నుంచి కురిసిన వర్షాలకు జీవం పోసుకున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కురుస్తున్న వర్షాలు ఆరుతడి, పత్తి పంటలకు ఆయుష్షు పోశాయి. రైతులు సాగు చేసిన పంటలో కలుపు తీసి, గుంటుకలు తోలి ఎరువులు వేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో ఈ పంటలకు లాభం చేకూరనుంది. దాదాపు 20 రోజులుగా జిల్లాలో వర్షపాతం ఆనవాళ్లులేవు. జులై రెండో వారంలో

(మిగతా 7లో)



జిల్లాలో ఎస్సారెస్పీ ప్రధాన కాలువ

రైతులకు పునరుజ్జీవం

- గతంలోనే కాలువల నిర్మాణం
- పనులు పూర్తయితే జిల్లాలో 2.57 లక్షల ఎకరాలు సాగులోకి

తుంగతుర్తి, న్యూస్‌టుడే

జిల్లాలోని రైతులకు సాగునీరు అందక కరవు కాటకాలతో తల్లడిల్లిన రోజులున్నాయి. పోరాటాల ఫలితంగా సూర్యాపేట జిల్లాలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండో దశ ద్వారా కాలువల పనులకు శంకుస్థాపన జరిగింది. పుష్కర కాలం కిందట కాలువలను తవ్వి వదిలేశారు. ఏనాడూ పంటలకు నీరందిన దాఖలాలు లేవు. ఫలితంగా నీరందదనే భావనకు రైతులు వచ్చి ఆశలు వదులుకున్నారు. ప్రస్తుతం శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు రూ. రెండు వేల కోట్లతో పునరుజ్జీవ పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతో జిల్లా రైతుల్లో ఆశలు సజీవమయ్యాయి. గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ పనులకు శంకుస్థాపన

(మిగతా 7లో)

శ్రీరామజనసాగరం మధ్యపత్రంలో

సస్యశ్యామలం కానున్న మండలాలు

నల్గొండ జిల్లా: కేతేపల్లి, వేములపల్లి, తిప్పర్తి

సూర్యాపేట జిల్లా: సూర్యాపేట, తుంగతుర్తి, తిరుమలగిరి, అర్వపల్లి, నూతనకల్, ఆత్మకూరు(ఎస్), పెన్‌పహాడ్, చివ్వెంల, నడిగూడెం, మునగాల, గరిడేపల్లి, చిలుకూరు

యాదాద్రి జిల్లా: మోత్కూరు

సాగునీరు అందనున్న మొత్తం గ్రామాల సంఖ్య: 198

సాగులోకి రానున్న భూమి: 2.57 లక్షలు

సంబరం.. అంబరం



కొండమల్లేపల్లిలో తొమ్మిది రోజులుగా జరుగుతున్న తీజ్ వేడుకలు గురువారంతో ముగిశాయి. ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జడ్పీ ఛైర్మన్ బాలునాయక్, ఎమ్మెల్యే రవీంద్రకుమార్, జిల్లా పాలనాధికారి గౌరవ్ ఉప్పల్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లెలగట్టుపైనున్న వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో వారు మొక్కలు నాటారు.

-2లో

బోనం.. ఘనం



శాలిగౌరారం మండలం వల్లాలలో బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

జిల్లాలోని పలు ప్రాంతాల్లో ముత్యాలమ్మ బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. శాలిగౌరారం, కట్టంగూరు, నార్కట్‌పల్లి, కేతేపల్లిల్లో ముత్యాలమ్మ ఆలయానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు..

-6లో

బకాయిల కోసం పడిగాపులు

• ప్రభుత్వాసుపత్రుల చుట్టూ లబ్ధిదారుల ప్రదక్షిణ • పథకం రద్దుతో బకాయిల చెల్లింపుపై అనుమానం


రామన్నపేటలోని ప్రాంతీయ ఆసుపత్రి

రామన్నపేట, న్యూస్‌టుడే: కేసీఆర్ కిట్టు పథకం అమలుతో గతంలో ప్రవేశపెట్టిన జననీ సురక్ష యోజన (జేఎస్‌వై) పథకం అమలు రద్దైంది. జేఎస్‌వై పథకాన్ని అట్టహాసంగా అటకెక్కించిన అధికారులు ఈ పథకం కింద లబ్ధిదారులకు చెల్లించాల్సిన నగదును మాత్రం విస్మరించారు. దీంతో జేఎస్‌వై బకాయిల కోసం లబ్ధిదారులు ప్రభుత్వాసుపత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఈ పథకం కింద ఇచ్చే కొద్దిపాటి నగదును సైతం ఎప్పుడు చెల్లిస్తారో తెలియక లబ్ధిదారులు గందరగోళానికి గురవుతున్నారు.

ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలు పెంచాలనే లక్ష్యంతో

ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలు పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం 2005లో జేఎస్‌వై పథకం ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద గతంలో రూ.1000 ఇచ్చేవారు. ఈ మొత్తాన్ని కొంతకాలం క్రితం రూ.750లకు తగ్గించారు. తగ్గించిన ఈ నగదును సైతం సకాలంలో చెల్లించకపోవటం లబ్ధిదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

యాదాద్రి జిల్లాలో

యాదాద్రి భువనగిరి జిల్లాలో జిల్లా కేంద్రమైన భువనగిరితో పాటు రామన్నపేట, చౌటుప్పల్, ఆలేరులో వైద్యవిధాన పరిషత్తు పరిధిలో ఆసుపత్రులున్నాయి. యాదాద్రి జిల్లాలోని పలు ఆసుపత్రులలో లక్ష్యానికి మించి ప్రసవాలు జరుగుతున్నాయి. ప్రధానంగా రామన్నపేట ప్రాంతీయ ఆసుపత్రులలో ప్రతినెల లక్ష్యానికి మించి 80కి పైగా ప్రసవాలు జరుగుతున్నాయి.

నిలిచిన చెల్లింపులు

జేఎస్‌వై పథకం కింద లబ్ధిదారులకు చెల్లింపులు నిలిచిపోయాయి. ఆసుపత్రుల్లో ప్రసవమైన మహిళలకు ప్రోత్సాహకంగా ఇచ్చే ఈ నగదును గతంలో ఆసుపత్రుల్లో నేరుగా నగదు లేదా చెక్కుల రూపంలో చెల్లించేవారు. తరువాత నేరుగా లబ్ధిదారుల ఖాతాలో చెల్లించే విధంగా డైరెక్ట్ బెనిఫియరీ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) పేరిట చేపట్టిన కార్యక్రమం సక్రమంగా జరుగటం లేదు. తాజాగా జూన్ నుంచి కేసీఆర్ కిట్టు పథకం అమలు కావటంతో రద్దైన జేఎస్‌వై బకాయిలు చెల్లింపుపై దృష్టి సారించే వారే కరువయ్యారు.

చెల్లించాల్సింది రూ.10లక్షలు పైమాటే

యాదాద్రి జిల్లాలోని ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవమైన మహిళలకు జేఎస్‌వై కింద చెల్లించాల్సిన బకాయిలు సుమారు 1300 మందికి పైగా లబ్ధిదారులకు రూ.10 లక్షలకు పైగా బకాయిలున్నాయి. ప్రధానంగా రామన్నపేట ప్రాంతీయ ఆసుపత్రిలో 400 మంది లబ్ధిదారులకు సంబంధించి రూ.3 లక్షలు, మిగతా ప్రాంతాల్లో జిల్లా అధికారి తెలిపిన వివరాల ప్రకారం... భువనగిరి ఆసుపత్రిలో 666 మందికి సంబంధించి రూ.5 లక్షలు, చౌటుప్పల్ ఆసుపత్రిలో రూ.3 లక్షల వరకు బకాయిలు రావాల్సి ఉందని జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టరు వి.కోట్యానాయక్ పేర్కొంటున్నారు.

లబ్ధిదారుల్లో గందరగోళం

జూన్ నుంచి కేసీఆర్ కిట్టు కార్యక్రమం ప్రారంభం కావటంతో మే వరకు ఆసుపత్రుల్లో ప్రసవమైన మహిళలకు జేఎస్‌వై కింద నగదు చెల్లింపుపై లబ్ధిదారులలో గందరగోళం నెలకొంది. ఈ పథకం రద్దు కావటంతో బకాయిలు చెల్లిస్తారో లేదోనని ఆసుపత్రుల చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నారు.

ఎప్పుడు ఇస్తారో తెలియటం లేదు

–నోముల కవిత, రామన్నపేట



నేను స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మే 13న ప్రసవమయ్యాను. అప్పుడు జేఎస్‌వై పథకం అములులో ఉంది. దీనితో ఈ పథకం కింద రూ.750 వస్తాయని చెప్పారు. ఇంతవరకు రాలేదు. ఇప్పుడు ఈ పథకం రద్దైనట్లు చెబుతున్నారు. కానీ మాకు రావాల్సిన బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టంగా చెప్పటం లేదు.

ప్రతిపాదనలు పంపించాం

–వి.కోట్యానాయక్, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి, భువనగిరి



జేఎస్‌వై పథకం ప్రస్తుతం రద్దైంది. ఈ పథకం కింద మే వరకు జిల్లా వ్యాప్తంగా రూ.10 లక్షలు వరకు బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఈ బకాయిలు చెల్లింపునకు కావాల్సిన బడ్జెట్ విడుదల చేయాలని కోరుతూ ప్రతిపాదనలు పంపించాం. వీలైనంత తొందరలో బడ్జెట్ విడుదలయ్యే అవకాశం ఉంది.

పురుగు మందు తాగి పత్తిరైతు ఆత్మహత్య

హాలియా, న్యూస్‌టుడే: అప్పులబాధతో యువ పత్తిరైతు పురుగు మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం మండలంలోని అనుములలో జరిగింది. ఎస్సై సతీష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అనుములకి చెందిన బొంగరాల కొండలుయాదవ్ (22) 8 ఎకరాల్లో పత్తిసాగు చేశారు. అందులో 5 ఎకరాలు సొంత భూమి కాగా 3 ఎకరాలు కౌలుకు తీసుకొని పత్తిసాగు చేశారు. పత్తిసాగుకు రూ.7లక్షలు అప్పు చేశారు. గత కొంతకాలంగా వర్షం కురవకపోవడంతో ఈ ఏడాది పంటచేతికి వస్తాదా రాదా అప్పుతీరుద్దా తీరదా అన్న బెంగతో గురువారం పత్తిచేలో పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఉదయం ఇంటి నుంచి పొలానికి వెళ్లిన కొండల్ సాయంత్రానికి ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పత్తిచేనుకు వెళ్లి చూసే సరికి కొండల్ పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్‌కుమార్ తెలిపారు. మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం సాగర్ కమలానెహ్రూ ఆసుపత్రికి తరలించారు.


ఆత్మహత్యకు పాల్పడిన కొండలుయాదవ్


పురుగుల మందు డబ్బా

సన్న బియ్యం కేసులో నిందితుల రిమాండ్

మిర్యాలగూడ గ్రామీణం, న్యూస్‌టుడే: మిర్యాలగూడ మండల పరిధి వెంకటాద్రిపాలెం గ్రామంలో మూతపడిన బియ్యం మిల్లులో సన్నబియ్యం పట్టుబడిన కేసులో ఐదుగురు నిందితులను గురువారం కోర్టులో రిమాండ్ చేసినట్లు గ్రామీణ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం... ఈనెల 5న పోలీసు తనిఖీల్లో ఉషా బియ్యం మిల్లులో 70 క్వింటాళ్ల సన్న బియ్యం పట్టుబడ్డాయి. కేసు విచారణలో భాగంగా సన్న బియ్యాన్ని పలు సంక్షేమ వసతి గృహాల వార్డెన్ల నుంచి కొనుగోలు చేసిన విషయం వెలుగు చూసింది. పట్టణానికి చెందిన మూడు వసతి గృహాలతో పాటు మరికొన్ని చోట్ల నుంచి కొనుగోలు చేసిన బియ్యాన్ని మిల్లులో నిల్వ చేసినట్లు విచారణలో తేలిందని, ఈమేరకు నిందితులు ధనావత్ నరేందర్, వీరయ్య, మునావత్ రాము, సాంబయ్య, కొండ వెంకన్నలను అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. వసతిగృహాల బియ్యం అమ్మకానికి సంబంధించి వార్డెన్లపై విచారణ సాగుతోందని, త్వరలో వార్డెన్లను అదుపులోకి తీసుకుంటామని ఎస్సై పేర్కొన్నారు.

రేషన్ దుకాణంపై విజిలెన్స్ దాడులు


దుకాణ నిర్వాహకురాలు నాగమణెమ్మ వాంగ్మూలం నమోదు చేసుకుంటున్న అధికారులు

మిర్యాలగూడ, న్యూస్‌టుడే: పట్టణంలోని ఈదులగూడ కాలనీ 33వ నెంబర్ రేషన్ దుకాణాన్ని గురువారం విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో 345 కిలోల రేషన్ బియ్యం అదనంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. కీ రిజిస్టర్‌కు దుకాణంలో ఉన్న స్టాకు మధ్య భారీ వ్యత్యాసాన్ని గుర్తించిన అధికారులు దుకాణా నిర్వాహకురాలు నాగమణెమ్మపై 6ఏ కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ ఎస్సై ఎస్‌కే గౌస్ తెలిపారు. దాడుల్లో సివిల్ సప్లై ఆర్‌ఐ గుర్రం రామకృష్ణారెడ్డి, ఏఆర్ఐ శ్రీకాంత్, వీఆర్వోలు ఉబ్బపల్లి మల్లేష్, మణి తదితరులు ఉన్నారు.

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫారంరేటు	77–00	78–00
రిటైల్	91–00	93–00
డ్రెస్డ్	127–00	135–00
స్కిన్‌లెస్	150–00	158–00

గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట

☛ తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ గుత్తా, కలెక్టర్ ఉప్పల్, జడ్పీచైర్మన్ బాలు, ఎమ్మెల్యే రవీంద్రకుమార్


వేడుకలకు హాజరైన 40 తండాలకు చెందిన గిరిజన మహిళలు

కొండమల్లేపల్లి, న్యూస్‌టుడే: కొండమల్లేపల్లి మండల గిరిజన సేవా సమితి, తీజ్ కమిటీ ఆధ్వర్యంలో స్థానికంగా తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్న తీజ్ వేడుకలు గురువారంతో ముగిశాయి. ముగింపు వేడుకల్లో ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ బాలునాయక్, ఎమ్మెల్యే రవీంద్రకుమార్, నల్గొండ జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు. స్థానిక మల్లెలగట్టుపై గల శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వారు మొక్కులు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ గుత్తా మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. జడ్పీ చైర్మన్ బాలునాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజనులకు 12శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. త్వరలో గిరిజన తండాలన్నీ గ్రామపంచాయతీలు కానున్నాయని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. మండలంలోని 40 గిరిజన తండాల ప్రజలు ఏకతాటిపై నిలిచి తీజ్ వేడుకలను నిర్వహించడం అభినందనీయని జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. ఈ సందర్భంగా మల్లేపల్లిలో బంజార భవన్ నిర్మాణం కోసం సర్వే నెంబర్ 107లో గల ప్రభుత్వ భూమిలో ఒక ఎకరాన్ని కేటాయించాలని బంజార నాయకులు కలెక్టర్‌కు విన్నవించగా స్పందించిన కలెక్టర్ వెంటనే నివేదిక పంపాలని వేదికపై ఉన్న ఆర్డీవో లింగ్యానాయక్‌కు సూచించారు. భవన నిర్మాణం కోసం ఎంపీ రూ.25 లక్షలు, జడ్పీ చైర్మన్ రూ.10 లక్షలు, ఎమ్మెల్యే రూ.10 లక్షలను తమకోటా నుంచి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. తీజ్ కమిటీ అధ్యక్షుడు ఆర్.దస్రూనాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంపీపీ మేకల శ్రీనివాస్‌యాదవ్, జడ్పీటీసీ సభ్యుడు ఆలంపల్లి నర్సింహ, వైస్ ఎంపీపీ డా.వేణుధర్‌రెడ్డి, సర్పంచి అందుగుల ముత్యాలు, ఉపసర్పంచి కుంభం శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ రవికుమార్, ఎంపీడీవో విజయలక్ష్మి, పీడీపీవో సక్కుబాయి, తహసీల్దార్ కిరణ్మయి, ఆలయ కమిటీ చైర్మన్ కుంభం పుల్లారెడ్డి, చెన్నారం, శ్రీను, మధు, లాలునాయక్ పాల్గొన్నారు.

పునరావాస పథకంలో ఎక్సైజ్ సిబ్బంది చేతివాటం

☛ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బాధితులు

☛ ఇద్దరి సిబ్బంది బదిలీ

తుంగతుర్తి, న్యూస్‌టుడే: నాటుసారాను అరికట్టాలనే ఆలోచనతో ప్రభుత్వం సారా తయారీ దారులకు ఉపాధికల్పన కోసం రూపొందించిన పునరావాస పథకం ఎక్సైజ్ సిబ్బందికి ఆదాయ మార్గంగా మారింది. తుంగతుర్తి ఎక్సైజ్ పోలీసు స్టేషన్ పరిధిలోని సిబ్బంది ఈ లబ్ధిదారుల నుంచి రూ.వేల రూపాయలు ఖర్చుల కోసం వసూలు చేశారు. దీంతో కొంత మంది లబ్ధిదారులు జిల్లా కలెక్టర్‌కు ఇటీవల ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టరు విచారణకు ఆదేశించారు. టాస్క్ ఫోర్స్ సీఐ తుంగతుర్తికి చేరుకొని ఫిర్యాదు దారులు, లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు సేకరించారు. లబ్ధిదారులు ఒక్కొక్కరి వద్ద ఖర్చుల కోసం రూ.8 వేల చొప్పున వసూలు చేసినట్లు సమాచారం. కలెక్టరుకు ఫిర్యాదు చేసిన విషయం వాస్తవమని తేలడంతో కారకులైన ఇద్దరు సిబ్బంది అస్లత్, ముస్తాక్‌లను తుంగతుర్తి నుంచి బదిలీ చేశారు. ఈ విషయమై జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌ను వివరణ కోరగా విషయం వాస్తవమేనని ఇద్దరి సిబ్బందిని తుంగతుర్తి నుంచి బదిలీ చేసినట్లు తెలిపారు.

భగీరథుడు వస్తున్నాడు..!



కోదండాపురం సమీపంలో సిద్ధమవుతున్న ఓహెచ్‌బీఆర్

- కోదండాపురంలో ముమ్మరంగా కొనసాగుతున్న 'మిషన్ భగీరథ' పనులు
- 366 ఆవాసాలకు తాగునీరు

పెద్దఅడిశర్లపల్లి, న్యూస్‌టుడే:

దేవరకొండ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల ఫ్లోరైడ్ సమస్యను శాశ్వతంగా దూరం చేసేందుకు కృష్ణాజలాలు వచ్చేస్తున్నాయి. జిల్లాలో చిరకాల సమస్య ఫ్లోరోసిస్‌ను తరిమికొట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'మిషన్ భగీరథ' పథకం చేపడుతోంది. దీనిలో భాగంగా పీఏపల్లి మండలం కోదండాపురం జలమండలి ప్లాంటులో ముమ్మరంగా పనులు కొనసాగుతున్నాయి. పదమూడేళ్లుగా ఏఎమ్మార్ ప్రాజెక్టు నుంచి జంట నగరాలకు నిరంతరంగా కృష్ణాజలాలు సరఫరా చేస్తున్న కోదండాపురం ప్లాంటు జిల్లావాసులనూ త్వరలో అక్కునచేర్చుకుని దప్పిక తీర్చనుంది. రెండేళ్లుగా పదెకరాలలో రూ.1306 కోట్లతో రూపుదిద్దుకుంటున్న ఈ నీటి శుద్ధిప్లాంటు పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ఈ ఏడాది చివరినాటికి దేవరకొండ, నాగార్జునసాగర్ నియోజకవర్గాలలోని 366 ఆవాసాలకు నీటినందించేందుకు అధికారులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. ఏఎమ్మార్ ప్రధాన కాల్వ నుంచి సంవత్సరంలో 0.5 టీఎంసీల నీటిని నీటిశుద్ధి ప్లాంటుకు తరలించి శుద్ధిప్రక్రియ చేపట్టనున్నారు. ఈ చర్యల్లో భాగంగా ప్రస్తుతం ఈ నీటిశుద్ధి ప్లాంటు 95 శాతం పనులు పూర్తయ్యాయి. నిర్ణీత 1706 కిలోమీటర్ల పైపులైన్ల ఏర్పాటు చేయాల్సి ఉండగా 65 శాతం వరకు పనులు చేపట్టారు.



కోదండాపురంలో ట్రయల్‌రన్ పూర్తయిన ఏరియేటర్

కోదండాపురం నుంచి పల్లెలకు...

యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్న ఈ కోదండాపురం ప్లాంటు నుంచి దేవరకొండ నియోజకవర్గంలో పీఏపల్లి మండలానికి చెందిన 74 ఆవాసాలకు, దేవరకొండ పట్టణం, మండలంలోని 17 ఆవాసాలకు, కొండమల్లేపల్లి, నేరెడుగొమ్ము మండలాలతో కలిపి మొత్తం 93 గ్రామాలకు, నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని పెద్దవూర మండలంలో 55, నిడమనూరులో 53, అనుములలో 41, త్రిపురారంలో ఐదు, తిర్మలగిరిలో 49, గుర్రంపోడులో 58, మాడ్గులపల్లి మండలంలో 12 ఆవాసాలతో కలిపి మొత్తం 366 గ్రామాలకు నీటిని సరఫరా చేసేందుకు సన్నాహాలు కొనసాగుతున్నాయి. ఇక్కడి నుంచి నీటిని పరిధిలోని గ్రామాలకు నీటిని సరఫరా చేసేందుకు 1094 కిలోమీటర్లు హెచ్‌డీపీ పైపులైను, 612 కిలోమీటర్లు డీఐ పైపులైన్లు ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నారు. వీటిద్వారా ఈ ఏడాది చివరి నాటికి నిర్ణీత గ్రామాల పరిధిలోని ఓహెచ్‌ఎస్‌ఆర్‌లకు నీటిని సరఫరా చేయనున్నారు. అక్కడి నుంచి ఇంటింటికీ నీటిని సరఫరా చేసేందుకు గ్రామీణ నీటిసరఫరా విభాగం యంత్రాంగం ఇప్పటికే టెండర్ల క్రతువును పూర్తిచేసి అంతర్గత పైపులైన్ల ఏర్పాటు చేపడుతోంది.

పీఏపల్లి వాసులకు తీరనున్న కృష్ణమ్మ తృష్ణ

జిల్లాలోని వందల గ్రామాలకు, జంట నగరాలకు గత పద్నాలుగేళ్లుగా తాగునీటినందించే ఏఎమ్మార్పీకి నెలవైన పీఏపల్లి మండల వాసులకు మాత్రం రక్షిత నీటికి సంవత్సరాల తరబడి ఎదురుచూపులు తప్పటంలేదు. ఇందుకు మండల వాసులు వేల ఎకరాలు సాగుభూములు, పలుగ్రామాలను త్యాగంచేసినా స్థానికులు కనీసం గుక్కెడు కృష్ణాజలాలకు నోచుకోలేకపోయారు. ఈ ప్రాజెక్టు నుంచి 2004 నుంచే పీఏపల్లి మండలం నుంచి జంటనగరాలకు, జిల్లాలోని గ్రామాలకు నీటిని తరలిస్తున్నా అధికార యంత్రాంగం మండలంలోని ఏ ఒక్క గ్రామానికీ కృష్ణాజలాలు సరఫరా చేయలేకపోయారు. ప్రారంభంలో కోదండాపురం నుంచి మండలంలోని గ్రామాలు ఎగువ(ఎత్తు)లో ఉండడంతో నసర్లపల్లి నుంచి పైపులైన్లు ఏర్పాటు చేసినా ఆయా పల్లెలకు చుక్కనీటిని సరఫరా చేయలేకపోయారు. కారణంగా మండల వాసులు కృష్ణాజలాలపై ఆశలు వదులుకున్నారు. ఇటీవల ముమ్మరంగా కొనసాగుతున్న మిషన్ భగీరథ పనులతో తిరిగి మండల వాసులకు కృష్ణాజలాలపై ఆశలు రేకెత్తుతున్నాయి. చివరికి భగీరథుడైనా పీఏపల్లి వాసుల దాహం కేకలు తీర్చుతాడో లేదో వేచిచూడాలి మరి.

గడువు నాటికి పూర్తిచేసేందుకు చర్యలు:



శ్రీధర్‌రెడ్డి, డీఈ, మిషన్ భగీరథ

కోదండాపురం నీటిశుద్ధి పథకం నుంచి దేవరకొండ, నాగార్జునసాగర్ నియోజకవర్గాలలోని 366 ఆవాసాలకు నీటిని సరఫరా చేసేందుకు పనులు చేపడుతున్నాం. ఈ ఏడాది చివరినాటికి నీరందించాలని లక్ష్యాన్ని నిర్ణయించాం. ఇప్పటికే నీటిశుద్ధి ప్లాంటు పనులు చివరి దశకు చేరాయి. త్వరలో పైపులైనూ పూర్తిచేస్తాం.

సిద్ధమైన నీటిశుద్ధి ప్లాంటు

ఈ పథకంలో కీలకమైన నీటిశుద్ధి ప్లాంటు పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఏఎమ్మార్ ప్రాజెక్టు ప్రధాన కాల్వ నుంచి తీసుకున్న సరఫరా చేసేందుకు పైపులైన్లు ఏర్పాటుచేశారు. ఏరియేటర్, క్లారిఫ్ల్యాక్యులేటర్, క్లోరినేషన్ భవనాలు, శుద్ధినీటి జలాశయం పనులు తుది దశకు చేరాయి. ఈ నీటిని పంపింగ్ చేపట్టే పంప్‌హౌజ్ పనులు కొంత నత్తనడకన సాగుతున్నాయి. ఇటీవల ముడినీటిని ప్రయోగాత్మకంగా ఏరియేటర్‌లో పరిశీలించారు. నీటిశుద్ధి ప్రక్రియలోని క్లోరినేషన్ భవనంలో మెకానికల్ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి.

ప్రభుత్వాల అండదండలతోనే ఇసుక అక్రమ రవాణా



సాగర్‌లో మాట్లాడుతున్న బొలిశెట్టి సత్యనారాయణ

నాగార్జునసాగర్, న్యూస్‌టుడే: దేశంలోని నదులను కాపాడుకోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కృష్ణానది పరిరక్షణ కమిటీ సభ్యులు బొలిశెట్టి సత్యనారాయణ అన్నారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లో రాజేంద్రసింగ్, విక్రంసోనిల ఆధ్వర్యంలో ఏర్పాటైన నదుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో దేశంలోని నదుల పరిస్థితులపై అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. నేడు దేశంలోని అనేక నదులు ఎండిపోవడానికి గల కారణం నదులలో ఇసుకను తరలించడంతో నీటి కొరత ఏర్పడుతుందన్నారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో ఇప్పటికి దేశంలో ఎండిపోయిన 30 నదులలో నీరు పారేవిధంగా తయారు చేసినట్లు తెలిపారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రభుత్వాల అండదండల కారణంగానే నదులలోని ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని చెప్పారు. ఈ కమిటీ ఆధ్వర్యంలోని బృందాలు దేశంలో చిన్ని, పెద్ద 101 నదులను పరిశీలించి అవి ఎండిపోవడానికి కారణాలను పరిశీలించి ఆగష్టు 16, 17, 18 తేదీల్లో బీజాపూర్‌లో నిర్వహించు సదస్సులో చర్చించడం జరుగుతుందన్నారు. కృష్ణానదిపై ఉన్న సమస్యలను తెలుసుకోవడానికి తాము ఆగష్టు 1న కృష్ణానది సముద్రంలో కలిసే హంసలదీవి ప్రాంతం నుంచి ఈ యాత్ర ఆగష్టు 15న బీజాపూర్‌కు చేరుతుందన్నారు. అక్కడ జాతీయ నీటి సంరక్షణ సదస్సును నిర్వహించనున్నట్లు సదస్సులో వివిధ నదులను పరిశీలించి వచ్చిన ప్రతినిధులు నదుల ఇబ్బందులను వివరించడం జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సుకు రాజేంద్రసింగ్, విక్రంసోనిలతో పాటు నీటిపారుదలశాఖాధికారులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బొలిశెట్టి సత్యనారాయణ, శివకుమార్, గిరిబాబు, పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడి.. కార్యకర్తల అరెస్టు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశంలోనే చట్టబద్ధత కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు అఖిలపక్షాన్ని సీఎం కేసీఆర్ దిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేస్తూ ఎంఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ముట్టడి చేపట్టారు. ముట్టడిలో పాల్గొన్న కార్యకర్తలు కలెక్టరేట్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు. అనంతరం కార్యకర్తలు అరెస్టులకు నిరసనగా మిర్యాలగూడ రోడ్డు, అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో చేశారు. ఆందోళన చేస్తున్న వారిని పోలీసులు చెరదగొట్టారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ ప్రతినిదులు మాట్లాడుతూ 24 ఏళ్ల నుంచి వర్గీకరణ కోసం ఉద్యమిస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమం ఆగదన్నారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్ నాయకులు యాతాకుల రాజయ్య, జానకిరామయ్య చౌదరి, కొమరె స్వామి, బకరం శ్రీనివాస్, బొజ్జ సైదులు, మేడి శంకర్, శివ శంకర్, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లోనికి దూసుకువస్తున్న కార్యకర్తలను అడ్డుకుంటున్న పోలీసులు

పైపులైన్ పనులు 15రోజుల్లో పూర్తిచేయాలి: కలెక్టర్



ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు అల్బెండజోల్ మాత్రలు వేస్తున్న కలెక్టర్ డా.గౌరవ్‌ఉప్పల్

నల్గొండ సంక్షేమం, న్యూస్‌టుడే: మిషన్‌భగీరథ వ్యవసాయ పొలాల్లో వేసే పైపులైన్ పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ డా.గౌరవ్‌ఉప్పల్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథపై సమీక్షించారు. మిషన్‌భగీరథ పథకాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని, నిర్దేశించిన సమయానికి ప్రతి ఇంటికి మంచినీరు అందించే విధంగా పనులు వేగవంతం చేయాలన్నారు. రెవెన్యూ మైనింగ్ శాఖల అధికారులను సమన్వయం చేసుకుని పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఉదయసముద్రం, టేల్‌పాండ్ ఏకేబీఆర్ సెగ్మెంట్ల వారీగా పనుల ప్రగతిని సమీక్షించారు. సమావేశంలో మిషన్ భగీరథ ఈఈలు, డీఈలు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి... నల్గొండ విద్యావిభాగం: 19ఏళ్ల లోపు వయస్సున్న పిల్లలు నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని కలెక్టర్ డా.గౌరవ్‌ఉప్పల్ తెలిపారు. గురువారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు గ్రామపంచాయతీలలో పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ నెల 17 నుంచి సెప్టెంబరు 23 వరకు 15ఏళ్ల లోపు పిల్లలందరికీ మిజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ వేయించాలని చెప్పారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా.భానుప్రసాద్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ అరుణ్‌కుమార్, ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ బాల నరేంద్ర, వెంకన్న, కౌన్సెలర్ అహ్మద్ ఖలీం, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మునుగోడు

12 నుంచి ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవాలు

నాంపల్లి(మర్రిగూడ), న్యూస్‌టుడే: ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవాలు ఈనెల 12 నుంచి 30వరకు నాంపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్నామని ఆ సంఘం జిల్లా కోశాధికారి ముదిగొండ మురళీకృష్ణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ వారోత్సవాల్లో విద్యారంగ సమస్యలతోపాటు ప్రజాసమస్యలను చర్చించడం జరుగుతోందని విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

మునుగోడు, న్యూస్‌టుడే: ప్రభుత్వం గర్భిణులకు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకున్నట్లయితే ఎంతో ఆరోగ్యంగా ఉంటారని అంగన్వాడీ ఉపాధ్యాయురాలు పి.పద్మ అన్నారు. ప్రీ స్కూల్ దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో ప్రీస్కూల్‌డే ఘనంగా జరుపుకున్నారు. అన్ని అంగన్వాడీ కేంద్రాలలో నులి పురుగుల మాత్రలను చిన్నారులకు ఆశా వర్కర్లు వేశారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

కిష్టాపురం(మునుగోడు), న్యూస్‌టుడే: ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఓ వివాహిత హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో బుధవారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందింది. ఎస్సై రాములు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన ఇంజం సత్యనారాయణ భార్య స్వాతి(27) ఆరోగ్యం బాగలేకపోవడంతో మనస్థాపానికి గురై జులై 24న ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యయత్నంకు పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందింది. మృతురాలి తండ్రి లక్ష్మారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

లక్కారం(చౌటుప్పల్‌గ్రామీణం), న్యూస్‌టుడే: జాతీయ రహదారి-65పై చౌటుప్పల్ మండలం లక్కారం వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. కోదాడ మండలం శ్రీరంగపురానికి చెందిన పొలిశెట్టి వీరభద్రం(35), భార్య స్పందన(28), మరో బంధువు రామినేని పద్మ(54)లతో కలిసి కారులో స్వగ్రామానికి హైదరాబాద్ నుంచి బయలుదేరారు. లక్కారం దర్గా వద్దకు రాగానే ముందున్న డీసీఎం అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో వెనుక నుంచి డీసీఎంను కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడగా చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. గురువారం క్షతగాత్రుల బంధువులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై చిల్లా సాయిలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

మర్రిగూడ, న్యూస్‌టుడే: మర్రిగూడ మండలం బీమనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బీమ్లా తండాలో గురువారం విద్యుదాఘాతంతో ఎద్దు మృతి చెందిన సంఘటన జరిగింది. తండాకు చెందిన రమావత్ డీప్లాకు చెందిన ఎద్దు గ్రామంలోని విద్యుత్తు స్తంభానికి వేసిన ఆధార తీగను తాకటంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. రూ.60వేల నష్టం వాటిల్లిందని బాధితుడు డీప్లా సంబంధిత ఆవేదన వ్యక్తం చేశారు.

వివాహిత అదృశ్యం

చౌటుప్పల్‌గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన బిజిలి సంతోష(22) నాలుగు రోజుల క్రితం చౌటుప్పల్‌లో పని ఉందని ఇంట్లో నుంచి బయటికి వెళ్లింది. తిరిగి మరల ఇంటికి రాలేదు. ఎంత వెతికినా ఆచూకి లభించకపోవడంతో భర్త ప్రసాద్ చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కూరగాయల ధరలు

(నిన్నటి ధరలు) కిలో ఒక్కంటికి రూ.లలో

చౌటుప్పల్‌గ్రామీణం, న్యూస్‌టుడే: మార్కెట్ ధరల ప్రకారం.. టమాట 50, వంకాయ 40, దొండ 30, ఆలుగడ్డ 20, దోస 25, బెండ 40, గోకర 30, బీర 30, కాకర 40, సొర 10, క్యారెట్ 80, క్యాబేజీ 30, పచ్చిమిర్చి 60, చామగడ్డ 40, కీర 30, చిక్కుడు 40, పొట్లకాయ 30, మునగ 80, బిన్నీస్ 80, కంద 50, క్యాప్సికమ్ 60, బీట్‌రూట్ 30.

సినిమాలు

చౌటుప్పల్

అంజిరెడ్డి: గౌతమ్‌నంద

శ్రీనివాస: ఫిదా

అనుసంధాన రోడ్లతో అవస్థలు

గ్రామాలను కలుపుతూ ఏర్పాటు చేసిన అనుసంధాన రోడ్లు రెండేళ్లుగా నిర్వహణ నిధులు లేకపోవటంతో అధ్వానంగా మారాయి. బురదమయం, రోడ్డుపైన కంకర తేలి ఎక్కడిక్కడ గుంతలు పడి, కంపచెట్లతో మూసుకు పోయాయి. ప్రధాన రహదారులపై దృష్టి పెట్టిన ప్రభుత్వం అనుసంధాన రోడ్లపైన దృష్టి సారించడం లేదు. రెండేళ్లుగా బీఆర్‌జీఎఫ్ నిధులు, పంచాయతీరాజ్ శాఖ మరమ్మతుల నిధులు లేకపోవటంతో అనుసంధాన రోడ్లను పట్టించుకునే వారే లేకుండా పోయారు. చండూరు మండలంలో ప్రధానంగా బోడంగిపర్తి-పుల్లెంల, లకినేనిగూడెం- చొప్పరివారి గూడెం, గుండ్రపల్లి-ఏనుగువారిగూడెం, శిర్ధేపల్లి-బోడంగిపర్తి, చండూరు-తుమ్మలపలి, ఉడుతలపల్లి-కస్తాల తదితర గ్రామాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తే తప్ప అనుసంధాన రోడ్లకు నిధులు లేవని పంచాయతీ రాజ్ శాఖ అధికారులు చెబుతున్నారు.

దర్పణం

– చండూరు, న్యూస్‌టుడే:



కంకరతేలి అధ్వానంగా మారిన గుండ్రపల్లి-ఏనుగువారిగూడెం



బురదమయంగా చండూరు-తుమ్మలపల్లి రోడ్డు



కంపచెట్లతో మూసుకుపోయిన లకినేనిగూడెం-చొప్పరివారిగూడెం

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

సంస్థాన్ నారాయణపురం, న్యూస్‌టుడే: ఎన్నికల ముందు కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగిడి మనోహర్‌రెడ్డి ఆరోపించారు. గురువారం మండలంలోని అల్లందెవిచెర్వు గ్రామంలో మండల అధ్యక్షుడు దాసోజు వెంకటాచారి అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కార్యవర్గ సమావేశంలో మనోహర్‌రెడ్డి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోనూరు వీరారెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి సాగర్ల లింగయ్య, వంగరి రఘు, రాములు, శివాజి, బిక్షపతి, నర్సింహ, లక్ష్మినారాయణ, వెంకటేశం, జంగయ్య, రాజు, బిక్కు, బిక్షపతి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మనోహర్‌రెడ్డి

సభను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న గంజి మురళీధర్

మునుగోడు, న్యూస్‌టుడే: నల్గొండలోని చిన్న వెంకట్ రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఈనెల 23న తెలంగాణ సామాజిక, ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆవిర్భావ సభకు అన్ని వృత్తి సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని టీమాస్, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గంజి మురళీదర్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో టీమాస్ మండల సన్నాహక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం ఏర్పడిన టీమాస్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో మిర్యాల వెంకన్న, చిట్టిపోలు పుల్లయ్య, పరమేశం, అన్వర్, నర్సింహ, శ్రీను, వీరయ్య పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతో కొత్త కళ తీసుకొస్తాం

చండూరు, న్యూస్‌టుడే: మొక్కల పంపెకంతో చండూరు బస్సు ప్రాంగణానికి కొత్తకళను తీసుకొస్తామని చండూరు సర్పంచి కలిమికొండ పారిజాత అన్నారు. గురువారం చండూరు బస్సు ప్రాంగణం ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాంగణం చుట్టు మొక్కలు నాటించి వాటిని తగిన విధంగా సంరక్షణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కంట్రోలర్ చిలుకూరి రాములు, ఐతరాజు మల్లేష్, వెంకటేశ్‌యాదవ్, పున్నధర్మేందర్, లక్ష్మయ్య, నర్సింహ పాల్గొన్నారు.

సమస్యలపై ఉద్యమాలు చేపట్టాలి

మునుగోడు, న్యూస్‌టుడే: రైతాంగ సమస్యలపై రైతు కూలీ, వ్యవసాయ కార్మిక సంఘాలను కలుపుకొని ఉద్యమాలు నిర్వహించాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండ శ్రీశైలం అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం ఉత్పత్తి ఖర్చుకు 50శాతం పెంచి మద్దతు ధరలు నిర్ణయించేందుకు పార్లమెంట్‌లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. చాపల మారయ్య, మిర్యాల వెంకన్న, యాసరాని శ్రీను, హనుమయ్య, యాదయ్య పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

చౌటుప్పల్, న్యూస్‌టుడే: తట్టు, రెబెల్లా వ్యాధులు రాకుండా పిల్లలకు రూ.3,000 విలువైన టీకాను ప్రభుత్వం ఉచితంగా ఇస్తోందని వర్కట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డి.స్వామి తెలిపారు. చౌటుప్పల్‌లోని జిల్లా ఉప వైద్య, ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో గురువారం తట్టు-రెబెల్లా టీకాలపై జరిగిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. తట్టు అనేది ప్రాణాంతకమైన అంటు వ్యాధి అని, చిన్నారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈనెల 17 నుంచి సెప్టెంబరు 23 వరకు టీకాలు వేయడానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించామని వివరించారు. సమావేశంలో సామాజిక ఆరోగ్య అధికారి సిహెచ్ చంద్రశేఖర్, సత్యనారాయణ, శ్రీనివాస్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

బస్సును పునరుద్ధరించాలని విద్యార్థుల ఆందోళన

చౌటుప్పల్‌గ్రామీణం, న్యూస్‌టుడే: తూర్పుగూడెం, కుంట్లగూడెం మీదుగా వలిగొండ నుంచి చౌటుప్పల్‌కు బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. గురువారం వలిగొండ ప్రధాన రహదారిపై మందోళ్లగూడెంలోని ఎంజీఎం వద్ద కొద్దిసేపు విద్యార్థులు ధర్నా చేశారు. గతంలో ఉన్న బస్సును రద్దు చేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు చెప్పారు. ఆర్టీసీ అధికారులు స్పందించి విద్యార్థుల కష్టాలను తొలగించేందుకు బస్సును నడిపించాలని కోరారు. చెన్నబోయిన వెంకటేశం, శివకుమార్, శ్రీశైలం, సైదులు, సాయి, రాజు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



మందోళ్లగూడెం వద్ద వలిగొండ ప్రధాన రహదారిపై ధర్నా చేస్తున్న విద్యార్థులు

మునుగోడు

శాంతి యాత్రను జయప్రదం చేయండి

సంస్థాన్ నారాయణపురం, న్యూస్‌టుడే: జమియత్ ఉలమా ఆధ్వర్యంలో ఈనెల 13న నారాయణపురం మండల కేంద్రంలోని మహెబూబియా మసీద్‌లో నిర్వహించే శాంతి యాత్రను జయప్రదం చేయాలని ముస్లిం మైనార్టీ నాయకులు గౌసొద్దీన్ ఖురేషీ, ఫయాజ్, రహీం షరఫ్ తెలిపారు. గురువారం వారు మండల కేంద్రంలోని మసీద్‌లో విలేకర్లతో మాట్లాడారు. శాంతియాత్ర కార్యాక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎంఏ హమీద్, నిజామొద్దీన్, బషీర్, జుబేర్, ఖాజా, బురాన్‌సాబ్ అల్తాఫ్, ఇల్యాస్, హజహార్ పాల్గొన్నారు.

నులి పురుగుల నిర్మూలనపై అవగాహన


చండూరు కస్తూర్బాలో నులిపురుగుల నివారణ ముందులను విద్యార్థినులకు వేస్తున్న వైద్య సిబ్బంది

సంస్థాన్ నారాయణపురం, న్యూస్‌టుడే: ఆగస్టు 17 నుంచి మండలంలో రుబెల్లా టీకా పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైద్యులు మోహనయ్య, పాపారావు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో జాతీయ నులి పురుగుల నిర్మూళన కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కరస్పాండెంట్ కట్ల భాస్కరాచారి, శంకర్, జొసెఫ్, సుగుణదేవి, పుష్పలత, పల్లవి పాల్గొన్నారు.

చండూరు, న్యూస్‌టుడే: 1-19 ఏళ్ల లోపు వయసున్న పిల్లలకు నులిపురుగుల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు, అంగన్‌వాడీల్లో గురువారం చేపట్టారు. స్థానిక కస్తూర్బా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చేపట్టిన కార్యక్రమానికి వైద్యాధికారి డా. చక్రవర్తి, ఎంపీడీవో శైలజ, ఎంఈవో రవీందర్, సర్పంచి కలిమికొండ పారిజాతలు హాజరయ్యారు. ఈసందర్భంగా వైద్యాధికారి డా. చక్రవర్తి మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని, సరైన ఆహారం తీసుకోవాలని, గోళ్లు ఎప్పటికప్పుడు తీసుకోవాలని సూచించారు.

సమస్యల పరిష్కారంలో విఫలం

చండూరు, న్యూస్‌టుడే: విద్యార్థి సంఘం నాయకుల పైన పోలీసులు లాఠీఛార్జీలు, అక్రమ అరెస్టులు చేయడాన్ని నిరసిస్తూ గురువారం మండలంలోని కళాశాలలను ఏబీవీపీ నాయకలు బంద్ చేపట్టారు. ఈ సందర్భంగా బాగ్ కన్వీనర్ పేర్ల గణేష్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. చండూరులో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. దోటి శివ, స్వామి, నాగరాజు, పవన్, శ్రీకాంత్, రామకృష్ణ, అనిల్, రాజు, మల్లేష్ పాల్గొన్నారు.

బస్సులు నడపాలని ధర్నా

గట్టుప్పల(చండూరు), న్యూస్‌టుడే: గట్టుప్పల నుంచి చౌటుప్పలకు విద్యార్థుల సమయానికి అనుకూలంగా బస్సులను నడపాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు గురువారం గట్టుప్పల చౌరస్తా వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ సుమారుగా 200 మంది విద్యార్థులు నిత్యం చౌటుప్పల్‌కు వెళ్లి చదువుకుంటున్నారని బస్సులు సరిపడలేకపోవటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రమేష్, భానుప్రసాద్, శ్రీకాంత్, లింగస్వామి, సురేష్, ప్రశాంతి పాల్గొన్నారు.

గట్టుప్పలలో కొనసాగుతున్న దీక్షలు

గట్టుప్పల(చండూరు), న్యూస్‌టుడే: గట్టుప్పలను మండలంగా చేయాలని కోరుతూ గ్రామంలో చేపట్టిన నిరసన దీక్షలు గురువారం నాటికి 304వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా మండల సాధన కమిటీ నాయకులు మాట్లాడుతూ ఉద్యమాన్ని తక్కువ చేసి మాట్లాడుతున్న నాయకులకు వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. మండల సాధన కమిటీ కన్వీనర్ ఇడెం కైలాసం, మల్లేషం, బొల్లేపల్లి వెంకటేశం, రబ్బాని, రమేష్, కిషోర్, దేవయ్య, అబ్బయ్య, ధర్మానాయక్, రమేష్, సుధాకర్, రవితేజ పాల్గొన్నారు.

ఉచిత విద్యను అమలు చేయాలి

చౌటుప్పల్, న్యూస్‌టుడే: చౌటుప్పల్‌లో గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ జరిపారు. ఉపకార వేతనాల బకాయిలు విడుదల చేయాలని, కేజీ టు పీజీ ఉచిత నిర్భంద విద్యను అందిస్తామన్న హామీని అమలు చేయాలని, నిరుద్యోగులక ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఏబీవీపీ బాగ్ కన్వీనర్ పోలెపల్లి నవీన్, బోయిని వంశీ, రాజ్‌కమల్, మల్లికార్జున్, సాయి, నరేశ్, సందీప్, శశి, భూషన్ పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో విద్యా సంస్థల బంద్ జరుపుతున్న ఏబీవీపీ కార్యకర్తలు

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

మునుగోడు, న్యూస్‌టుడే: సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థాన విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు కోమటి వీరేశం, మండల పార్టీ అధ్యక్షుడు బొడిగే అశోక్‌గౌడ్ డిమాండ్ చేశారు. విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కోరుతూ భాజపా ఆధ్వర్యంలో గురువారం తహసీల్దారు ప్రమీలకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆ పార్టీ నాయకులు గజ్జెల బాలరాజు, విమలమ్మ, రాజ్యలక్ష్మి, రాజారామ్, రమేష్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనానికి తొలగిన అడ్డంకులు

మర్రిగూడ, న్యూస్‌టుడే: మర్రిగూడ మండలం ఖుదాభక్షపల్లి, నామాపురం గ్రామాలలో రెండురోజులుగా నిలిచిన మధ్యాహ్న భోజనం అడ్డంకులు తొలిగి గురువారం సాఫీగా జరిగింది. ఈ పాఠశాలలకు నాంపల్లి పౌరసరఫరాల శాఖ ద్వారా సకాలంలో బియ్యం పంపిణీ కాకపోవడంతో మధ్యాహ్న భోజన ఏజన్సీలు వంటలు చేయలేకపోయారు. ఈ విషయమై స్పందించిన ఎంఈవో సుధాకర్ సంబంధిత అధికారులతో సంప్రదించి ఆయా పాఠశాలలకు బియ్యం పంపిణీని వేగవంతం చేశారు. అలాగే నామాపురం గ్రామంలో రెండు రోజులుగా భోజన ఏజన్సీల మధ్య జరుగుతున్న గొడవలను ఎంఈవో సుధాకర్ సామరస్యంగా పరిష్కరించి మధ్యాహ్న భోజనానికి ఎలాంటి ఆటంకం లేకుండా చేశారు. దీంతో ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిరంతరాయంగా కొనసాగుతుంది.

గురుకుల విద్యకు ప్రోత్సాహం


గురుకుల పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న నాయకులు

చౌటుప్పల్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యను ప్రోత్సహిస్తోందని టీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుండమల్ల సతీష్‌కుమార్ అన్నారు. చౌటుప్పల్‌లో నూతనంగా ఏర్పాటైన సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలను ఆయన గురువారం సందర్శించారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. వారికి ప్రభుత్వం ద్వారా అందిస్తున్న వసతి, సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సతీష్‌కుమార్ మాట్లాడుతూ, కేజీ టు పీజీ ఆంగ్ల మాధ్యమంలో ఉచిత నిర్బంద విద్యను అందించాలనే కేసీఆర్ లక్ష్యం మేరకు రాష్ట్రంలో 516 గురుకుల విద్యాలయాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ సందర్శనలో టీఆర్ఎస్వీ నాయకులు గడగొట్టి మధు, మనోజ్, చంద్రశేఖర్, శశి, శ్రీకాంత్, కిరణ్, శివ పాల్గొన్నారు.

పాత పింఛన్ విధానం పునరుద్ధరించాలని ధర్నా



చండూరు చౌరస్తాలో ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

చండూరు, న్యూస్‌టుడే: సీపీఎస్ పింఛన్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్నే తిరిగి పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి ఆధ్వర్యంలో పలువురు ఉపాధ్యాయులు చండూరు చౌరస్తాలో గురువారం టెంట్ వేసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సీపీఎస్ విధానం ద్వారా ఉపాధ్యాయుల భవిష్యత్ ఆశలు ఆవిరిగా మారాయన్నారు. ఉపాధ్యాయులు చేపట్టిన ధర్నాకు ఎంఈవో రవీందర్, ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ సంఘీభావం తెలిపారు. డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి ఖుర్షీద్‌మియా, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్. లింగయ్య, భిక్షపతి, వెంకటేశ్వర్లు, నాగరాజు, అలివేలు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: రాష్ట్రంలో 2004 నుంచి నియమించిన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పింఛను రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని గురువారం ఉపాధ్యాయ సంఘాలు తహసీల్దార్ శ్రీనివాస్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్, ముత్యాలు, శేఖర్, శోభ, మహేశ్వరి, అశోక్‌రెడ్డి, విజయరాణి, సురేష్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయులు, ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పింఛన్ పథకాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని వర్తింపజేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు దర్శనం రత్నయ్య, టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షులు సుధాకర్ అన్నారు. పాత పింఛన్ విధానాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం ఎంపీడీవో సీతాకుమారి, తహసీల్దారు ప్రమీలకు ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈసారపు యాదగిరి, నటరాజ్, వెంకట్‌రెడ్డి, సైదులు, రామేశ్వర్, శశికుమార్ పాల్గొన్నారు.

కుమ్మరులు ఆర్థికంగా ఎదగాలి

అంతపేట(మర్రిగూడ), న్యూస్‌టుడే : కుమ్మరులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.వెంకటేశ్వర్లు అన్నారు. అంతంపేటలో గురువారం జరిగిన శాలీవాహన సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మాడ్గుల శివ, ప్రధాన కార్యదర్శిగా కాసుల మల్లేష్, ఉపాధ్యక్షుడిగా మాడ్గుల సతీష్, సహాయ కార్యదర్శిగా మాడ్గుల మోహన్, కోశాధికారిగా మాడ్గుల నర్సింహ, మరో పది మందిని కార్యవర్గ సభ్యులుగా ఎంచుకున్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

మునుగోడు, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఎంపీటీసీ సభ్యుడు పందుల భాస్కర్ అన్నారు. పంద్రాగస్టు సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించనున్న పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉజ్వల రూరల్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ బొడ్డు నాగరాజుగౌడ్, దుబ్బ వెంకన్న, పుల్లయ్య, వెంకటరమణ పాల్గొన్నారు.

అధిక రుసుముల వసూలును అరికట్టాలి

చౌటుప్పల్, న్యూస్‌టుడే: ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక రుసుముల వసూళ్లను అరికట్టాలని తెలంగాణ ప్రైవేటు విద్యా సంస్థల పేరెంట్స్ అసోసియేషన్ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ అధ్యక్షుడు రాచకొండ రవి ప్రభుత్వాన్ని కోరారు. చౌటుప్పల్‌లో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులు పేరెంట్స్‌తో కమిటీని ఏర్పాటు చేసి ఫీజులను నిర్ణయించాలని, ఈ ఫీజుల వివరాలను, పాఠశాల ఆదాయ, వ్యయాలను బహిరంగంగా ప్రదర్శించాలని ఆదేశించిందని తెలిపారు. ఈ ఆదేశాలను ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పాటించడం లేదని, వారిపై చట్టపరంగా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులపై మోయలేని పుస్తకాల భారం మోపుతున్నారని, బడి సంచీ బరువు తగ్గించాలనే ఆదేశాలను కూడా అమలు చేయడం లేదన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలు ఫలితాల కోసం, రుసుముల కోసం విద్యార్థులపై పెడుతున్న ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేరున్న కార్పొరేట్ విద్యా సంస్థల్లో విద్యార్థులు ఒత్తిడికి తట్టుకోలేక చనిపోతున్నారని, వారిపై ఒత్తిడి తగ్గేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యలపై తమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులను చైతన్యపర్చి ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టడానికి పోరాడనున్నట్టు తెలిపారు. సమావేశంలో సంఘ రాష్ట్ర కార్యదర్శి వంగాల యాదగిరిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పాశం కృష్ణ, బల్లెం రామస్వామి, శ్రీనివాసరావు , తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నల్గొండ విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాకు చెందిన అర్హులైన బీసీ నిరుద్యోగ అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల ఉద్యోగ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో వివిధ కోర్సుల్లో నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు ఈ నెల 20లోపు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ శిక్షణ కేంద్రం నల్గొండ సంచాలకులు కె.విజయ్‌కుమార్ గురువారం తెలిపారు. డిప్లమా, డిగ్రీ బీటెక్ చేసిన అభ్యర్థులకు హైదరాబాద్ సైదాబాద్‌లోని బీసీ స్టడీసర్కిల్‌లో 50 రోజుల పాటు సీసీటీవీ, ఫైర్ అలారం, బర్‌గ్లర్ అల్లారం, యాక్సెస్ కంట్రోల్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 08682-220007, బీసీ స్టడీసర్కిల్ నల్గొండలో సంప్రదించాలని కోరారు.

స్థానికంగా నివసించని అధికారులపై వేటు

● దేవరకొండ నగర పంచాయతీపై కలెక్టర్ సమీక్ష ● సమస్యల పరిష్కారంలో సిబ్బంది తీరుపై ఆగ్రహం



నగర పంచాయతీ అధికారులు, కౌన్సిలర్ల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, చిత్రంలో ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ, న్యూస్‌టుడే: దేవరకొండ నగర పంచాయతీలో నెలకొన్న సమస్యలు జిల్లా వరకు వస్తున్నాయని, వాటిని ఇక్కడ పరిష్కరించడంలో ఎందుకు విఫలమవుతున్నారంటూ జిల్లా కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ నగర పంచాయతీ అధికారులు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం దేవరకొండ నగర పంచాయతీలో ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పంచాయతీ ఛైర్మన్, అధికారులు, కౌన్సిలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రతి గ్రీవెన్స్‌లో దేవరకొండ నగర పంచాయతీకి సంబంధించి ఫిర్యాదులు వస్తున్నాయని మీ పని తీరు బాగాలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా పట్టణంలో తాగునీరు, పారిశుద్ధ్యం సమస్య విపరీతంగా ఉందని, చిన్నారులు జ్వరాల బారిన పడుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. పెండ్లిపాకల వాటర్ ఫిల్టర్ బెడ్ నుంచి పట్టణానికి అదనంగా కృష్ణాజలాలు తీసుకొచ్చేందుకు మరో మోటార్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాల్సిందిగా గతంలోనే సూచించినప్పటికీ ఎందుకు స్పందించటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో జంతు ప్రదర్శన తరహాలో కోతులు, పందులు, పశువులు, కుక్కలు తిరుగుతూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయని కౌన్సిలర్లతో పాటు స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన స్పందిస్తూ పందుల నివారణకు యజమానులతో సమావేశం ఏర్పాటు చేయాలని ఆర్డీవో లింగ్యానాయక్‌కు ఆదేశించారు. కోతులను పట్టే నిపుణులను పిలిపించి వాటిని అడవుల్లో పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ ప్రణాళిక అధికారి అంజయ్య స్థానికంగా ఉండడం లేదని నల్గొండ నుంచి వస్తున్నారని స్థానిక ప్రజాప్రతినిధులు తెలపడంతో కలెక్టర్‌తో పాటు ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికంగా ఉండని ఏ అధికారి, సిబ్బంది అయినా సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఆర్డీవో లింగ్యానాయక్, నగర పంచాయతీ ఛైర్మన్ కేతావత్ మంజ్యానాయక్, కమిషనర్ పూర్ణచందర్, వైస్‌ఛైర్మన్ నల్లగాసు జాన్‌యాదవ్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

అటవీ భూములకు సాగునీరు అందించాలి



హాలియాలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

హాలియా, న్యూస్‌టుడే: గిరిజన రైతులు సాగు చేస్తున్న అటవీ భూములకు సాగునీరు అందించాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం హాలియా వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన అటవీభూమి సాగుదారుల జిల్లా సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గిరిజన రైతులకు రక్షణగా నిలిచే అటవీ హక్కుల చట్టం 2006లో తీసుకురావడం జరిగిందన్నారు. ఈ చట్టం అమల్లోకి వచ్చి పదేళ్లు కావస్తున్నా నేటికి అమలుకావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన రైతులందరికి పట్టాదారు పాస్‌బుక్స్ ఇవ్వాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఫారెస్టు అధికారులు గిరిజన రైతుల జోలికి వస్తే సీపీఎం పక్షాన పెద్దఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. గిరిజన రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరారు. గిరిజనులను అటవీ నుంచి దూరం చేయాలనే ఆలోచనను విరమించుకోవాలని కోరారు. కొర్రా శంకర్‌నాయక్ అధ్యక్షతన జరిగిన సదస్సులో రైతు సంఘజిల్లా అధ్యక్షుడు వేరేపల్లి వెంకటేశ్వర్లు, పండ్లతోటల రైతుసంఘ జిల్లా కార్యదర్శి కూన్‌రెడ్డినాగిరెడ్డి, అవుతా సైదులు, పాపానాయక్, మునినాయక్, ఆనంద్, కత్తి శ్రీనివాసరెడ్డి, బిచ్చునాయక్, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాలను సకాలంలో సాధించాలి: జడ్పీ సీఈవో

కేతేపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు పరుస్తున్న వివిధ పథకాలను అర్హులైన నిరుపేదలకు సకాలంలో అందించి ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలని జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వాహణాధికారి వి.హనుమానాయక్ పేర్కొన్నారు. కేతేపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో అమలవుతున్న వివిధ ప్రభుత్వ పథకాల తీరును సమీక్షించారు. హరితహారంలో ఏయే గ్రామాల్లో ఎన్ని మొక్కలు నాటారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పల్లెల్లోని ప్రతినివాస గృహంలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేవిధంగా ప్రజలను అధికారులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ప్రోత్సహించాలని కోరారు. మండల పరిషత్తు కార్యాలయ సిబ్బంది హాజరు పటికను, దస్త్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి.కరుణ తదితరులు పాల్గొన్నారు.

బోనాల సందడి



నల్గొండలో బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

నీలగిరి, న్యూస్‌టుడే: నల్గొండ పట్టణంలోని 27వ వార్డు పరిధిలోని అక్కలాయిగూడం, గందంవారిగూడం, కృష్ణవేణికాలనీ, ద్వారకానగర్ కాలనీల ప్రజలు గురువారం ముత్యాలమ్మకు బోనాలు సమర్పించారు. కోలాటం, నృత్యాలు, భజనలు, మేళతాళాలతో ఊరేగింపుగా గ్రామంలోని కాలనీల ప్రజలు అమ్మవారికి బోనాలు సమర్పించారు. బోనాల మహోత్సవంలో వార్డు కౌన్సిలర్ పిల్లి సత్యవతి, తెదేపా పట్టణ అధ్యక్షులు పల్లి రామరాజు, కాలనీవాసులు మన్నెం మల్లేషం, మన్నెం ఇస్తారి, రాములు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నీలగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని 39వ వార్డు పరిధిలోని గిరకబావిగూడంలో గురువారం రాత్రి అమ్మవారికి బోనాలు సమర్పించారు. శ్రావణ మాసం అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకుంటే తమ సమస్యలు తీరుతాయని భక్తుల నమ్మకం. ఆటాపాటలతో అమ్మవారి ఆలయం వద్ద ఆడిపాడారు.



కట్టంగూరులో బోనాలు తీసుకెళ్తున్న మహిళలు



నల్గొండలో బోనాలతో అమ్మవారిగుడివద్దకు వెళ్తున్న మహిళలు



శాలిగౌరారంలో బోనాలతో మహిళలు

వికటించిన మద్యం మత్తు ఉపశమన యత్నం

గొంతులో ఉల్లిగడ్డ ఇరుక్కొని వ్యక్తి మృతి

నేరడుగొమ్ము(చందంపేట), న్యూస్‌టుడే: మద్యం మత్తు నుంచి ఉపశమనం కోసం ఉల్లిగడ్డ మింగగా గొంతులో ఇరుక్కొని ఊపిరాడక వ్యక్తి మృతిచెందిన ఘటన బుధవారం అర్ధరాత్రి నల్గొండ జిల్లా నేరడుగొమ్ము మండలం పడమటితండాలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రభుత్వం ఇటీవల పంపిణీ చేసిన ఇళ్ల స్థలాల విషయంలో పడమటి తండాలోని ప్రజలు రెండు వర్గాలుగా ఏర్పడ్డారు. ఆ వర్గాల మధ్య ఘర్షణ జరగడంతో 30 మందిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపారు. దీంతో పండుగలు, వివాహం ఏ కార్యక్రమమైనా ఆ రెండు వర్గాలు వేర్వేరుగా జరుపుకుంటున్నాయి. ఈ నెల 1న ఆ తండాలో మొలకల పండుగ(తీజ్)ను ప్రారంభించి వెదురుబుట్టల్లో గోధుమలు చల్లారు. తొమ్మిదిరోజుల అనంతరం గురువారం మొలకలు తొలగించేందుకు ఆ వర్గాలు వేర్వేరుగా సిద్ధమయ్యారు. అదే తండాకు చెందిన సివిల(45) జీవనోపాధి కోసం హైదరాబాద్‌లో తాపీమేస్త్రిగా పనిచేసేవారు. తీజ్ వేడుకలకు బుధవారం ఉదయం ఆయన స్వగ్రామానికి వచ్చారు. తన ఇంటి వెనకభాగంలో ఓ వర్గానికి చెందిన వారు వేడుకల్లో భాగంగా ఉయ్యాలను ఏర్పాటు చేశారు. పండగ సంప్రదాయం ప్రకారం ఉయ్యాల ఊగేందుకు సివిల అర్ధరాత్రి వెళ్తూ మద్యం మత్తు నుంచి ఉపశమనం పొందేందుకు ఉల్లిగడ్డ మింగారు. ఈ క్రమంలో ఊపిరాడక మృతిచెందాడని సీఐ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. అతన్ని మరో వర్గానికి చెందిన వారు అర్ధరాత్రి కొట్టిచంపారని స్థానికులు ఆరోపించారు. దీంతో ఇరువురి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది.



మృతుడు నేనావత్ సీవిల (పాతచిత్రం)

జెండా కర్రల దహనం..

సివిల మృతికి మరో గ్రూపు వారే కారణమని మొలకల బుట్టల కోసం ఏర్పాటు చేసిన పందిరి, బుడియబాపు ఆలయం ఎదుట ఉన్న వెయ్యి జెండాల కర్రలను కిరోసిన్ పోసి నిప్పంటించి దహనం చేశారు. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక కేంద్రం సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తీసుకున్నారు. గురువారం తెల్లవారుజామున పోలీసులు రావడంతో ఇరువర్గాల వారు పరారయ్యారు. దేవరకొండ ప్రభుత్వాసుపత్రిలో మృతదేహానికి శవపరీక్ష నిర్వహించిన వైద్యులు మృతుడి గొంతులో ఉల్లిగడ్డ ఉందని నిర్ధారించారని సీఐ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఆ తండా బందోబస్తు ఏర్పాటు చేశామని సీఐ పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

పెళ్లింట్లో విషాదం

పామనగుండ్ల(కట్టంగూరు), న్యూస్‌టుడే: తన వివాహ పత్రికలను బంధువులకు, స్నేహితులకు అందజేసి వస్తూ, జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషాద ఘటన మండలంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శాలిగౌరారం మండలం పెర్కకొండారానికి చెందిన యామగాని నవీన్ కుమార్ (25) సీఏ పూర్తిచేసి హైదరాబాద్‌లో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారు. నవీన్ వివాహం ఈనెల 17న నిశ్చయం కాగ, హైదరాబాద్‌లో బంధువులకు, స్నేహితులకు వివాహ పత్రికలు అందజేసి, తన స్నేహితుడు జహంగీర్‌తో కలిసి ద్విచక్రవాహనంపై పెర్కకొండారానికి వెళ్తున్నారు. కట్టంగూరు మండలం పామనగుండ్ల శివారులో లారీ వీరి వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నవీన్, జహంగీర్‌కు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను నార్కట్‌పల్లి కామినేని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ నవీన్ మృతిచెందినట్లు ఎస్సై రంజిత్ వివరించారు.

‘ఆరుతడి’కి ఆయుష్షు

(మొదటి పేజీ తరువాయి) కురిసిన వర్షం ఆ తర్వాత పత్తాలేదు. మూడోవారం నుంచి ఉష్ణోగ్రతలు అధికంగా నమోదై దాదాపు వేసవిని తలపించాయి. పంటలు ఎండిపోవడాన్ని చూసిన అన్నదాతలు చేసిన శారీరక శ్రమ, పెట్టిన పెట్టుబడి రెండింటికి తీవ్రంగా నష్టమే జరుగుతుందనే ఆవేదన చెందారు.

పంటలకు మేలు

☛ జులై 18 నుంచి 21 వరకు కురిసిన వర్షాల తర్వాత ఒక వర్షమే లేదు. వర్షం కురిసిన వెంటనే ఆరుతడి పంటలతో పాటుగా పత్తి పంటలో కలుపు తీసివేసి, గుంటుక తోలారు. తర్వాత ఇప్పటివరకు అన్నదాతలు ఎరువులు, పురుగు మందులు చల్లారు. ఆ తర్వాత ఎక్కడో ఒకచోట నామమాత్రంగా వర్షం కురిసినప్పటికీ పెద్దగా ప్రభావం చూపలేదు. రెండు రోజులుగా వర్షం రావడం వల్ల మొక్కలకు లాభమే.

☛ 15రోజులకు పైగా జిల్లాలో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదయ్యాయి. ఎండలు అధికంగా ఉండడంతో పత్తిలో రసం పీల్చే పురుగులు ఆశించడం ప్రారంభమైంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా అవన్నీ దరిదాపుల్లోకి రాకుండా పోతాయి.

☛ పెసర పంట చేతికొచ్చే దశలో ఉంటే కొంత ఇబ్బందికరమే. పంటలు ఆలస్యంగా వేయడం వల్ల ప్రస్తుతం ఏలాంటి నష్టంలేదు.

☛ నిన్నమొన్నటివరకు ఉష్ణోగ్రతలకు తట్టుకోలేక వడలిపోయే దశకు చేరుకున్న ఆరుతడి, పత్తి పంటలకు ఈ వర్షంతో ఆయుష్షు పోసినట్లే.

☛ ఈ వర్షంతో అన్ని రకాల పురుగు నుంచి పత్తి, ఇతర పంటలకు రక్షణ ఉంటుంది. పంటను ఆశించిన పురుగులు కూడా నాశనం అవుతాయి.

☛ తద్వార చీడపీడల నివారణకు పిచికారి చేసే మందుల కోసం రైతన్నకు అదనపు భారం తగ్గుతుంది.

యాదాద్రిలో అధికంగా..

ఉమ్మడి జిల్లాల్లో నల్గొండ, సూర్యాపేట మినహా యాదాద్రి భువనగిరిలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదైంది. నల్గొండ జిల్లాలో సాధారణ వర్షపాతం 262.7 మి.మీ.కాగా 259.5 మి.మీ నమోదైంది. సూర్యాపేటలో 896.6.. కాగా 796.6 మి.మీ. నమోదైంది. అలాగే యాదాద్రి భువనగిరిలో 310.. కాగా 326 మి.మీ. వర్షం కురిసింది. ఈ వర్షాలు ఎండిపోయే దశలోఉన్న పత్తి, వరి, మొక్కజొన్న పంటలకు జీవాన్ని పోశాయి. పూర్వ జిల్లాలోని పలు ప్రాంతాల్లో అధిక వర్షం కురిసింది. దాంతో రైతులు పొలంపనుల్లో నిమగ్నమయ్యారు. భువనగిరి, తుంగతుర్తిల్లో వరి, కంది పంటలు నీట మునిగాయి. పొలాల్లో నీరు లేకుండా చూసుకోవాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. నీరు నిల్వ ఉంటే పంటలు నష్టపోయే అవకాశం అధికమని చెబుతున్నారు. భువనగిరిలో కురిసిన వర్షాలకు మూసీ పొంగింది. బీబీనగర్, భూదాన్‌పోచంపల్లి మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పిలాయిపల్లి వంతెనను ద్విచక్ర వాహనంపై దాటుతున్న ఒక వ్యక్తి గల్లతయ్యారు.

నల్గొండ జిల్లాలో పంటల సాగు

పంటలు	సాధారణ సాగు	సాగైన పంటలు	శాతం
జొన్న	644	644	100
సజ్జ	728	448	62
కంది	10381	5131	49
పెసర	2798	1102	39
పత్తి	2,13000	225700	105

ఈ వర్షాల వల్ల పంటలకు మేలు

డా॥ మురళి, ఏరువాక శాస్త్రవేత్త.

ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల పంటలకు మేలే. పంటను ఆశించిన క్రిమీకీటకాలు నాశనం అవుతాయి. ఇప్పుడిప్పుడే పూతకు వస్తున్న పంటకు బలం చేకూరే అవకాశం ఉంది. రైతులు పంటలో నీరు నిల్వకుండా చూసుకోవాలి.

కారు, ద్విచక్రవాహనం ఢీ: ఒకరు మృతి

అయిటిపాముల(కట్టంగూరు), న్యూస్‌టుడే: బంధువులను పరామర్శించడానికి వస్తూ, జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిచెందిన సంఘటన గురువారం మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అయిటిపాములలో అనారోగ్యంతో మృతిచెందిన యువకుని కుటుంబ సభ్యులను పరామర్శించడానికి సూర్యాపేట జిల్లా నాగారాం మండలం పస్తాలకి చెందిన పిల్లా సోమయ్య (55), ఆయన కుమారుడు మధుతో కలసి ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. కాగ అయిటిపాములలో జంక్షన్ వద్ద రోడ్డు దాటుతుండగా, విజయవాడ నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్తున్న కారు ఢీకొట్టింది. ప్రమాదంలో సోమయ్యకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందారు. మధుకు గాయాలయ్యాయి. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ వివరించారు.

గడువు పొడిగింపు

నల్గొండ విద్యావిభాగం, న్యూస్‌టుడే: నల్గొండ, సూర్యాపేట యాదాద్రి-భువనగిరి జిల్లాలకు చెందిన అర్హులైన బీసీ నిరుద్యోగ అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్ర వెనకబడిన తరగతుల ఉద్యోగ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం నల్గొండ ఆధ్వర్యంలో గురుకుల టీచర్ పోస్టులు టీజీటీ, పీజీటీ ప్రాథమిక పరీక్షలో ఉత్తీర్ణత సాధించినవారికి మెయిన్స్‌కు ఉచిత క్రాష్‌కోర్సు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆశిక్షణ కేంద్రం నల్గొండ సంచాలకులు కె.విజయ్‌కుమార్ తెలిపారు. హిందీ సబ్జెక్టులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాలకు 08682-220007 చరవాణిని సంప్రదించాలని కోరారు.

సర్వర్ ఆగి.. సర్వమాగి

(మొదటి పేజీ తరువాయి) నిర్మాణాల అనుమతులకు కొత్తగా దరఖాస్తులు సిద్ధం చేసుకుని పెట్టుకున్నప్పటికీ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం లేకుండా పోయింది. శ్రావణమాసంలో ఇంటి నిర్మాణాలకు మంచి ముహూర్తాలు ఉండటంతో ఎక్కువ మంది పనులు ప్రారంభించేందుకు సామగ్రి సిద్ధం చేసుకున్నారు. ఉద్యోగులు బ్యాంకు రుణం కావాల్సిన వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బ్యాంకు రుణం కావాలంటే విధిగా ఇంటి నిర్మాణ అనుమతి పత్రం పొందుపరచాల్సి ఉంటుంది. నిర్మాణ అనుమతి రాకపోవడం.. రుణం అందకపోవడంతో కొంతమంది నైరాస్యంలో మునిగిపోయారు. మరి కొంత మంది అనుమతి లేకుండానే భవన నిర్మాణాలు ప్రారంభిస్తున్నారు. అడ్డుకోవడానికి వెళ్లిన అధికారులపై యాజమానులు తిరగబడుతున్నారు. ‘అనుమతి ఇవ్వరూ.. నిర్మాణాలు చేయనివ్వరా?’ అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో చేసేది లేక పట్టణ ప్రణాళిక అధికారులు నిస్సహాయులుగా మిగిలిపోతున్నారు.

మోక్షంలేని దరఖాస్తులు

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడ, నల్గొండ, సూర్యాపేట, భువనగిరి, కోదాడ పురపాలికలతోపాటు దేవరకొండ, హుజూర్‌నగర్ నగర పంచాయతీల్లో వందల సంఖ్యలో ఇంటి నిర్మాణాల అనుమతులు నిలిచిపోయాయి. వాటిని సకాలంలో పరిష్కరించాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించకపోవడంతో సమస్య జఠిలంగా మారుతోంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ఇంటి నిర్మాణాల అనుమతుల్లో నెలకొన్న సర్వర్ సమస్యను పరిష్కరించేలా కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రైతులకు ‘పునరుజ్జీవం’



జిల్లాలో దెబ్బతిన్న ప్రధాన కాలువ

(మొదటి పేజీ తరువాయి) చేశారు. పనులు పూర్తయితే జిల్లా రైతులకు సాగునీటి కొరతతీరి భవిష్యత్తు తరాలకు వ్యవసాయం వరప్రదాయిని కానుంది.

2.57 లక్షల ఎకరాలకు నీరు

గతంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో సుమారు 2.57 లక్షల ఎకరాలకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండో దశ (కాకతీయ కాలువ) ద్వారా గోదావరి జలాలను అందించాలని కాలువల్ని రూపకల్పన చేశారు. సుమారు. రూ.1,118 కోట్లు ఖర్చు చేశారు. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలంలోని వెలిశాల నుంచి ప్రగతి నగర్ వరకు ప్రధాన కాలువ 11 కి.మీ. నిర్మించారు. దీనికి 69, 70, 71 డిస్ట్రిబ్యూటరీ కాలువలను ఏర్పాటుచేసి వాటికి ఇరువైపుల పిల్ల కాలువను ఏర్పాటుచేసి నీరందించాలనేది లక్ష్యం. సూర్యాపేట జిల్లాలో తుంగతుర్తి, తిరుమలగిరి, అర్వపల్లి, నూతనకల్, ఆత్మకూరు(ఎస్), సూర్యాపేట, పెన్‌పహాడ్, చివ్వెంల, నడిగూడెం, మునగాల, చిలుకూరు గరిడేపల్లి, మండలాలు, నల్గొండ జిల్లాలో కేతేపల్లి, వేములపల్లి, తిప్పర్తి మండలాలు, యాదాద్రి మండలంలో మోత్కూరు మండలాల్లో మొత్తం 198 గ్రామాలకు గోదావరి నీటిని అందించాలని కాలువలను రూపొందించారు.

మారనున్న స్వరూపం

ఇప్పటి వరకు జరిగిన పనుల వల్ల రైతులకు ఎలాంటి లాభం చేకూరలేదు. ఏ ఒక్క పంట పూర్తికాలానికి నీరందించిన దాఖలాలు లేవు. గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ పునరుజ్జీవ పథకం ద్వారా ప్రాజెక్టు స్వరూపం మారనుంది. మేడిగడ్డ నుంచి లోయర్ మిడ్ మానేరుకు నీటిని విడుదల చేయటం వల్ల రెండో దశ కాలువలకు నిరంతరం నీటి విడుదల జరగనుంది. దీనివల్ల జిల్లాకు నిరంతరాయంగా నీటిని అందించే వెసులుబాటు కలుగుతుందని పాలకులు చెబుతున్నారు. ఇదే జరిగితే ఈ ప్రాంత ప్రజలకు దానికి మించిన సంతోషం మరొకటి ఉండదు.

జలాశయాల ఏర్పాటుపై దృష్టి

పునరుజ్జీవ పథకంలో భాగంగా జిల్లాలో మరో నాలుగు జలాశయాలను నిర్మించాలనే తలంపుతో ప్రభుత్వం ఉంది. అందుకు కావాల్సిన చెరువుల పరిశీలనపై మంత్రి జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, జిల్లా పాలనాధికారి సురేంద్ర మోహన్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే నియోజక వర్గంలోని రుద్రమచెరువు, వెంపటి, గొట్టిపర్తి, బండ రామారం చెరువులను అధికారులతో కలిసి పరిశీలించారు. అంతేగాక నియోజక వర్గంలోని అన్ని చెరువులకు గోదావరి జలాలు వచ్చి చేరేలా తూముల ఏర్పాటుపై ఆలోచనలో ఉన్నారు. ఇదంతా కూడా ప్రణాళిక ప్రకారం అనుకున్న సమయానికి జరిగితే పాలకులు చేప్పేలా 2018 సంవత్సరం చివరికి రైతులకు సాగునీరు పుష్కలంగా అందనుంది. ప్రాజెక్టు ద్వారా నీటి విడుదల జరిగినపుడు ఈ నీరు అన్ని ప్రాంతాలకు వెళ్లేలా కాలువ నిర్మాణం పూర్తిగా జరగలేదు. అనేక చోట్ల కాలువలు దెబ్బతిన్నాయి. పునరుజ్జీవ పథకం పూర్తయ్యేలోపు జిల్లాలో జలాశయాల నిర్మాణంతో పాటు కాలువలను ఆధునికీకరించాల్సిన అవసరం ఉంది.



ఎస్సారెస్పీ కాలువలను పరిశీలిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే (దాచిన చిత్రం)

వరద వస్తేనే నీటి విడుదల

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండి వరద గేట్లు ఎత్తినపుడు మాత్రమే లోయర్ మిడ్‌మానేరు ద్వారా రెండో దశకు నీటిని విడుదల చేసి జిల్లాకు నీటిని విడుదల చేస్తారు. సుమారు పదేళ్ల వ్యవధిలో వేళ్లమీద లెక్కగట్టే రీతిలోనే నీటి విడుదల జరిగింది. అదికూడా సుమారు నలభై రోజులకు మించి నీరు విడుదల జరగలేదు.

రైతుల దశతిరుగుతుంది..

కాసం మల్లయ్య రైతు, తుంగతుర్తి




దశాబ్దాల కాలంగా తుంగతుర్తి ప్రాంత ప్రజలు సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారు. మంచి దిగుబడుల ఇచ్చే భూములున్నా వాటిలో పంటలు పండించడానికి నీరు లేకపోవటంతో వేల ఎకరాల భూములు పడావు పడ్డాయి. చాలాకాలంగా గోదావరి జలాల కోసం ఎదురు చూసి అసువులు బాసిన రైతులు, నాయకులు ఉన్నారు. జిల్లా రైతులకు సాగునీరందించడానికి ముఖ్యమంత్రి పునరుజ్జీవ పథకం అమలు చేయటం అభినందనీయం. అది పూర్తై జిల్లాకు నీరందితే రైతులకు అంతకు మించిన అదృష్టం మరొకటి ఉండదు.


ఎస్సారెస్పీ ప్రాజెక్టుపైకి వెళ్తున్న ముఖ్యమంత్రి వాహన శ్రేణి


కరీంనగర్, మెదక్ జిల్లా నేతల మాటామంతీ


వేదికపై వేములవాడ ఎమ్మెల్యే రమేష్, మంత్రి పద్మారావు, రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్


వేదికపై మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్


సభా ప్రాంగణానికి వస్తున్న కరీంనగర్ ఎంపీ వినోద్, ఎమ్మెల్యే దయాకర్ రావు, వరంగల్ నేతలు

శ్రీరామజనసాగరం

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 46 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించే లక్ష్యంతో చేపడుతున్న శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకానికి గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం పోచంపాడులో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, నల్గొండ, ఖమ్మం, నిజామాబాద్ తదితర జిల్లాల నుంచి రైతులు, తెరాస శ్రేణులు భారీగా తరలివచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టు ఆవశ్యకత గురించి వివరించారు. మేడిగడ్డ నుంచి రోజుకు రెండు టీఎంసీల నీరు ఎత్తిపోసి ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేసితీరుతామని పేర్కొన్నారు. - ఈనాడు, నిజామాబాద్


వేదిక వద్ద ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్న హోం మంత్రి నాయిని


వేదిక వద్ద మంత్రి ఈటలతో ఎమ్మెల్సీ ఫరీదొద్దీన్


ఎంపీ కవితతో మంత్రి పోచారం


జుక్కల్, బోధన్ ఎమ్మెల్యేలు హన్మంత్ షిండే, షకీల్, నిజామాబాద్ జడ్పీ ఛైర్మన్ రాజు






పునరుజ్జీవ పథకం పైలాన్ ఇదే


వేదికపై ఎంపీ కవిత సెల్ఫీ


వరద కాలువ వద్ద ప్రత్యేక పూజలు


ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రెడ్డి ఎంపీ బాల్క సుమన్ మాటామంతి


కరీంనగర్ ఎమ్మెల్యే కమలాకర్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు


ప్రభుత్వ విప్ కొప్పుల ఈశ్వర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే కోనప్ప


ప్రదర్శనతో సభా ప్రాంగణానికి వస్తున్న మత్స్యకారులు



జాతీయ రహదారిపై నిలిచిన వాహనాలు : ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శన


అభివాదం చేస్తున్న కార్యకర్తలు

భూ అక్రమాలకు 'రాంకీ'దే బాధ్యత



అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న పత్రాలను పరిశీలిస్తున్న ప్రజా సంఘాల నాయకులు



రాంకీ సంస్థ ఆక్రమించిన రైతుల భూములను పరిశీలిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

- సంస్థపై కేసు నమోదు చేసి రైతులకు న్యాయం చేయాలి
- సీపీఎం, ప్రజాసంఘాల నాయకుల ధ్వజం
- 'ఈనాడు' కథనానికి స్పందన



ఈనాడు నల్గొండ – న్యూస్‌టుడే, చిట్యాల: పట్టాదారులకు తెలియకుండా భూముల ఆక్రమణ ఘటనపై 'ఈనాడు' గురువారం ప్రచురించిన 'రైతుల భూముల్లో రాంకీ రాళ్లు' కథనానికి సీపీఎం, ప్రజాసంఘాల రాష్ట్ర నాయకత్వం స్పందించింది. గ్రామంలోని పలువురు రైతులకు తెలియకుండా రాంకీ వారి భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఉదంతాన్ని 'ఈనాడు' కథనంగా ప్రచురించగా స్పందించిన భూనిర్వాసితుల పోరాట కమిటీ రాష్ట్ర కన్వీనర్ బి.వెంకట్, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టి.సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొంతల చంద్రారెడ్డిల ఆధ్వర్యంలోని ప్రతినిధుల బృందం గురువారం చిట్యాల మండలం వెలిమినేడును సందర్శించింది. బాధిత రైతులతో సమావేశమై వారి సమస్యలను ప్రతినిధులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వివాదాస్పదమైన భూముల వద్దకు వెళ్లి రాంకీ సంస్థ పాతిన కొన్ని రాళ్లను(కడ్డీలను) వారు తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలిమినేడు పరిసరాల్లో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్లకు రాంకీ యజమాన్యమే పూర్తి బాధ్యత వహించి.. వీటిని రెండు రోజుల్లో రద్దు చేయించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, ఆర్డీవోలు గ్రామాన్ని సందర్శించి భూ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని, అధికార యంత్రాంగం తాత్సారం చేసే కొద్దీ రైతులు మరింత ఆందోళనకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. పరిశ్రమలను ఏర్పాటుచేస్తామని చెబుతూ రైతులనుంచి కారు చౌకగా కొన్న రాంకీ సంస్థ వాటిని ఎక్కువధర చూపుతూ రిజిస్ట్రేషన్ చేయించుకుని ఐసీఐసీఐ బ్యాంకు ద్వారా ఎక్కువ మొత్తాన్ని లబ్ధిగా పొందిందన్నారు. పరిశ్రమలు ఏర్పడకుండానే సాగించిన ఈ భూదందా ఖచ్చితంగా అక్రమమేనన్నారు. ఈ సమస్యపై శుక్రవారం హైదరాబాద్‌లో రెవెన్యూ మంత్రిని, సీసీఎల్ఏను కలిసి వారి దృష్టికి తీసుకెళ్తామన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతుల నుంచి సేకరించిన భూమిని 5ఏళ్లలో వినియోగించుకోకపోతే తిరిగి రైతులకు అప్పగించాలన్నారు. వారంరోజుల్లో రైతులకు జరిగిన అన్యాయంపై రాజకీయాలకతీతంగా వెలిమినేడులో సభ నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం (వ్యకాసం) రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, మండల కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య, స్థానిక సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

నివేదిక ఇవ్వండి

చిట్యాల, న్యూస్‌టుడే: 'రైతుల భూముల్లో రాంకీ రాళ్లు' పేరుతో 'ఈనాడు'లో గురువారం ప్రచురితమైన కథనానికి చిట్యాల తహసీల్దారు సీహెచ్.విశాలాక్షి స్పందించారు. పలువురు రైతులకు తెలియకుండా వారి భూములను రాంకీ సంస్థ, కొందరు బినామీలు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న విషయాన్ని కథనంగా ప్రధాన సంచికలో ప్రచురించగా సంబంధిత వ్యవహారంపై నివేదిక ఇవ్వాలని గ్రామ వీఆర్వోను తహసీల్దారు ఆదేశించారు.

వ్యక్తిగత పరిశుభ్రత అవసరం

అన్నెపర్తి(నల్గొండ అర్బన్), న్యూస్‌టుడే: చిన్నారులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని పటాలం కమాండెంట్ శ్రీనివాస్ కుమార్ అన్నారు. గురువారం పటాలంలోని పాఠశాలలో చిన్నారులకు నట్టల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్బెండజోల్ మాత్రలు చిన్నారులకు వేయడం మూలంగా కడుపులో ఉన్న నులి పురుగులను నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో డా.రామకృష్ణప్రసాద్, ఆర్ఐ వెంకన్న, భాస్కర్‌రావు, శ్రీరాముల నాగేశ్వర్‌రావు, సుగుణ,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



మాత్రలు వేస్తున్న కమాండెంట్ శ్రీనివాస్‌కుమార్

ఎన్జీలో ఫైనాన్స్ కమిటీ సమావేశం

నల్గొండ టౌన్, న్యూస్‌టుడే: నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో గురువారం కళాశాల ఫైనాన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ ఉన్నత విద్యామండలి జాయింట్ డైరెక్టర్ ధర్జన్ హాజరై కళాశాల ఆర్థిక పద్దులకు సంబంధించిన వివరాలు తెలుసుకుని సలహాలు, సూచనలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నాగేందర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎంజీయూలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

నల్గొండ టౌన్, న్యూస్‌టుడే: ఏబీవీపీ నాయకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో గురువారం నల్గొండ పరిధిలోని అన్నెపర్తి ఎంజీయూలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎంజీయూ ఏబీవీపీ నాయకులు గణేశ్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలను విడుదల చేయాలని, శాంతియుతంగా అన్ని జిల్లాల కలెక్టరేట్ల ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థి నాయకులపై లాఠీ ఛార్జి చేయడం దుర్మార్గమన్నారు. ఏబీవీపీ విద్యార్థి నాయకులపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు ఏబీవీపీ నాయకులు యూనివర్సిటీలో తరగతులను బహిష్కరించారు. కార్యక్రమంలో బాలరాజు, వెంకట్, అనీల్, వంశీ, పవన్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

దరఖాస్తుల ఆహ్వానం

పానగల్–వ్యవసాయం–1టౌన్, న్యూస్‌టుడే: దళిత సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఏటా అందజేస్తున్న అవార్డుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అకాడమీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కత్తుల సూర్యనారాయణ, అమరారపు తిరుమలేష్‌లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జగ్జీవన్‌రామ్, కొమురంభీమ్, డా॥ జయశంకర్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, సర్వాయి పాపన్నగౌడ్, రావి నారాయణరెడ్డి తదితరుల పేర్లతో ఈ అవార్డులు సెప్టెంబర్ 10న కేరళలోని మునార్‌లో అందజేయడం జరుగుతుందని తెలిపారు. వివరాలకు 9703116845, 9849133960 చరవాణిలను సంప్రదించాలని కోరారు

అవగాహన సదస్సు వాయిదా

నల్గొండ విద్యావిభాగం, న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించే మట్టివినాయక ప్రతిమల అవగాహన సదస్సు వాయిదా వేసినట్లు డీఈవో డా.ఏలే చంద్రమోహన్ గురువారం తెలిపారు. వాతావరణ పరిస్థితి, వర్షసూచనల నేపథ్యంలో మట్టి వినాయక ప్రతిమల తయారీకి అనువుగా లేనందున వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. తర్వాత నిర్వహించే తేదీని ప్రకటిస్తామన్నారు. వివరాలకు జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మిపతి చరవాణి 9848578845 నెంబరును సంప్రదించాలని కోరారు.

ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

నల్గొండ విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో వివిధ కేటగిరిలలో యోగ్యులైన ఉపాధ్యాయులను ఎంపిక చేసి అవార్డులు ప్రదానం చేసేందుకు అర్హులైన 15 ఏళ్ల సర్వీసు పూర్తిచేసుకున్న ఉపాధ్యాయుల నుంచి నిర్ణీత నమూనాలో ఈ నెల 28లోపు దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఏలే చంద్రమోహన్ తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు మార్గదర్శకాలు మండల విద్యాధికారులకు మెయిల్ చేసినట్లు, డీఈఓ నల్గొండ.బ్లాగ్‌స్పాట్.కామ్ నందు పొందుపరిచినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు ఎంఈవోలకు ఈ నెల 28లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ఉడాయించిన వ్యాపారిని పట్టుకున్న పోలీసులు

రూ.1.77 కోట్లు అప్పు తీసుకున్నట్లు తేల్చిన బాధితులు, వ్యాపారి అరెస్టు

మేళ్లచెరువు, న్యూస్‌టుడే: మేళ్లచెరువులో వివిధ వర్గాల ప్రజలను నమ్మించి రూ.లక్షలు అప్పులు తీసుకుని ఉడాయించిన వ్యాపారిని పోలీసులు గురువారం అరెస్టు చేశారు. మేళ్లచెరువు ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మేళ్లచెరువుకు చెందిన తవ్వా శ్రీనివాసరావు అనే వ్యాపారి ఇటీవల కాలం వరకు ఆటోమొబైల్ దుకాణం నడిపాడు. ఆ సమయంలో తనకు పరిచయం ఉన్న వారి వద్ద రూ.లక్షల్లో అప్పులు తీసుకున్నాడు. ఆ క్రమంలోనే తాను తీసుకున్న అప్పులు రూ.కోట్లకు చేరాయి. గత మార్చి నెలలోనే అతను గ్రామం నుంచి ఉడాయించాడు. దీంతో బాధితులు మార్చి 13న మేళ్లచెరువు ఠాణాలో ఫిర్యాదు చేశారు. రూ.1.77 కోట్లు వరకు అతను తమను నమ్మించి అప్పుగా డబ్బు తీసుకున్నారని పేర్కొంటూ 72 మంది బాధితులు తమ సంతకాలతో ఈ ఫిర్యాదునిచ్చారు. దీంతో పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. కోదాడ టౌన్ సీఐ రజితారెడ్డి ఆధ్వర్యంలో నిందితుడు శ్రీనివాసరావును గురువారం అరెస్టు చేసి హుజూర్‌నగర్ కోర్టుకు రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై తెలిపారు.



తవ్వా శ్రీనివాసరావు అరెస్టును చూపుతున్న మేళ్లచెరువు ఎస్సై రవికుమార్

నీటి విడుదలపై కాంగ్రెస్ నాయకులకు మౌనమెందుకు: గుత్తా


నల్గొండ అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా ప్రజలు సాగు, తాగు నీటికి ఇబ్బంది పడుతున్నా కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం నీటిని విడుదల చేయడంలేదని, ఈ విషయంలో కాంగ్రెస్ నాయకులు ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని నల్గొండ ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. గురువారం నల్గొండలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా జిల్లాకు చెందిన పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సీఎల్పీ నాయకుడు జానారెడ్డిలు ఒక్క ఉత్తరం రాయలేని పరిస్థితి ఉందన్నారు. పదవుల కోసం పొట్లాడుకోవడం తప్ప వీరికి జిల్లాప్రజల ఇబ్బందులు పట్టవని విమర్శించారు. ప్రభుత్వం కృష్ణా బోర్డుకు నీటి విడుదలపై లేక రాసినట్లు చెప్పారు. అదేవిధంగా యదాద్రి థర్మల్‌పవర్ ప్రాజెక్టు రూ.25 వేల కోట్లతో నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెరాస నియోజకవర్గ ఇన్‌ఛార్జి దుబ్బాక నర్సింహారెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, తుమ్మల లింగస్వామి, అబ్బగోని రమేష్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి

ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి

నల్గొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాములు యాదవ్ డిమాండ్ చేశారు. నల్గొండలోని ముగ్దుం భవన్‌లో గురువారం నిర్వహించిన ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలన్నారు. రాష్ట్రంలో డెంగీ, మలేరియా, విషజ్వరాలను అరికట్టడంలో వైద్యశాఖ విఫలమైందన్నారు. ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బంది పోస్టులను భర్తీ చేయడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని విమర్శించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలులో అవినీతి పెరిగిందన్నారు. జిల్లా అధ్యక్షుడు లింగా నాయక్ అధ్యక్షతన వహించిన ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా సత్యం, బూడిద సురేష్, పరమేశం, వెంకటేశం, రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి రాములు యాదవ్

స్వాధీనంలో అలసత్వం



● అక్రమార్కుల చెరలో ఆలయ భూములు ● పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

దేవాలయాల నిర్మాణం సమయంలో అప్పటి పాలకులు ఆలయాల నిర్వహణ కోసం వేల ఎకరాలు కేటాయించారు. ఇప్పటి మన పాలకులు ఆలయాల భూములనేకాదు ఆలయాలను కనిపించకుండా చేస్తున్నారు. వందల ఎకరాల భూములు ఉన్నా దూపదీప నైవేద్యం పెట్టని దీనస్థితి నెలకొంది. అధికారుల మధ్య కొరవడిన సమన్వ యలోపంతో ఆక్రమణలకు గురైనా భూములను స్వాధీనం చేసుకోవడంలో అలసత్వం వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆక్రమణలకు గురైన భూములను గుర్తించి స్వాధీనం చేసుకునేందుకు సర్వేయర్‌ను కేటాయించినా ఫలితం లేకుండాపోయింది.

– నీలగిరి, న్యూస్‌టుడే

జిల్లాలో దేవాలయాలు... భూములు

ఉమ్మడి నల్గొండ జిల్లాలో సుమారు 800 దేవాలయాలు ఉండగా, 512 ఆలయాలకు 13,446 ఎకరాల భూమి ఉంది. ఆలయాలలో దూప దీప నైవేద్యం కోసం అప్పటి పాలకులు, దాతలు ఆలయాలకు భూములు కేటాయించారు. రెవెన్యూ అధికారులు, ఆలయ అధికారులు, స్థానికుల మధ్య సమన్వయం లేక అనేక ఆలయాల భూములు ఆక్రమణకు గురయ్యాయి. కొన్ని ఆలయాలకు చెందిన భూములలో ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాలు ఇతర నిర్మాణాలు వెలిశాయి ఉమ్మడి జిల్లాలో ఇప్పటికి భూవివాదం కేసులు 125 వరకు దేవాలయ శాఖ ట్రిబ్యునల్, హైకోర్టు విచారణలో ఉన్నాయి. ఆలయాల పోషణకోసం ఇచ్చిన భూములను నేడు మన పాలకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు భూములను కన్పించకుండా చేశారు. రెవెన్యూ రికార్డులలో దేవుని పేరు తొలగించి ఆ పేరుతో ఉన్న వ్యక్తుల పేరుతో భూములు బదలాయించిన సంఘటనలు అనేకంగా ఉన్నాయి.

ఆక్రమణలో ఛాయా సోమేశ్వరాలయ భూమి

పానగల్ ఉదయ సముద్రం చెరువు సమీపంలో 12వ శతాబ్దంలో నాటి కుందూరు చోళరాజులు త్రికూట ఆలయ గర్భాలయంలోని శివలింగంపై నిరంతరం ఛాయ పడేలా ఛాయాసోమేశ్వరాలయాన్ని నిర్మించారు. ఆలయం, కొలను, భక్తులు సేదతీరడానికి సమీపంలో ఉండేలా 16 ఎకరాలకు పైగా భూములు ఉండేవని స్థానికులు, దేవాదాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఆలయంలోకి వెళ్లేందుకు దారి కూడా సక్రమంగా లేకుండా ఉన్న భూమిని కాజేశారు. ఆలయ సేవ చేసేవారికి కేటాయించిన భూములను సొంత పట్టాలుగా మార్చుకుని అనుభవిస్తున్నారు. ప్రస్తుతం అక్కడ ఆలయం నీటి కొలను మాత్రమే మిగిలింది. ఉత్సవాల సందర్భంగా ఆలయానికొచ్చే భక్తులకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఆలయ భూమిని స్వాధీనం చేసుకునేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

➡ నల్గొండ పట్టణంలోని లతీఫ్ షా ఖాద్రి గుట్ట వెనుక భాగంలో శివాలయం, వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయాలకు 14 ఎకరాల భూమిని అర్చకుల స్వాధీనం నుంచి ఇతరులకు మారింది. భూమిని స్వాధీనం చేసుకునేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకునేందుకు ఆక్రమణదారులు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అన్ని ఆధారాలు ఆలయానికి ఉన్నా భూమి స్వాధీనం చేసుకోలేకపోతున్నారు.



ఆక్రమణకు గురైన కొన్ని భూములు

కనగల్ మండల గడ్డంవారి యడవల్లిలో శివాంజనేయ స్వామి ఆలయం పేరుతో 30 ఎకరాల భూమి ఉంది. శివాలయాలనికి భక్తులు వెళ్లేందుకు దారిలేకుండా చేశారని గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. భూమితో గ్రామానికి సంబంధం లేని అర్చకుడు సాగు చేస్తున్నారని ఫిర్యాదు చేసినా అధికారులు అలసత్వం వహిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

➡ చితంపల్లి మండలం మదనాపురం గ్రామంలోని లక్ష్మీనర్సింహ స్వామి ఆలయానికి రికార్డు ప్రకారం 257 ఎకరాల భూమి ఉంది. సాగుదారులు భూములకు సక్రమంగా కౌలు ఇవ్వకపోవడంతో ఆలయాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

రెవెన్యూ సహకారం లేక భూములు స్వాధీనం చేసుకోలేకపోతున్నాం:

సులోచన, దేవాదాయ. ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్

ఉమ్మడి జిల్లాలో ఆక్రమణకు గురైన ఆలయ భూములను స్వాధీనం చేసుకునేందుకు రెవెన్యూ అధికారుల సహకారం లేదు. దేవాదాయశాఖకు సిబ్బంది లేకపోవడంతో ఏం చేయలేకపోతున్నాము. మేము గుర్తించినవి స్వాధీనం చేసుకోవాలని రెవెన్యూశాఖను కోరినా అనేక కారణాలతో కాలయాపన చేస్తున్నారు. భూముల కేసులు దేవాలయశాఖ ట్రిబ్యునల్ పరిశీలనలో ఉన్నాయి. కొన్ని ఆలయాలకు భూములు ఉన్నట్లు దస్త్రాలు ఉన్నా అవి ఎక్కడ ఉన్నాయని చూపించాలని అధికారులను కోరినా స్పందించడం లేదు. ప్రభుత్వం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి జిల్లాలోని కొన్ని ఆలయాలను పరిశీలించారే తప్ప భూములను సర్వే చేసి స్వాధీనం చేసుకోలేదు.

పంటల్లో కలుపే సవాల్

నల్గొండ వ్యవసాయం, న్యూస్‌టుడే: ప్రతి రైతుకు పంట సాగులో కలుపే ప్రధానమైన సవాల్‌గా ఉంటుందని ఆచార్య జయశంకర్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ డా॥ మాధవి అన్నారు. గురువారం ఎఫ్-3 సంస్థ ఆధ్వర్యంలో వివిధ పంటలు-కలుపు యజమాన్యం అనే అంశంపై రైతులకు ఒక రోజు శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానంగా కలుపు నివారణకు అతిముఖ్యమైన అనుసరణీయ మార్గం వేసవిలో దుక్కులు దున్నడమేనని సూచించారు. రైతులు వేసవి కాలంలో దుక్కులు తయారు చేసుకున్నట్లుయితే 50శాతం కలుపు నివారించే గలిగే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి దశలో పంట యజమాన్య పద్ధతులు పాటిస్తూ కలుపు నివారణకు చర్యలు చేపట్టవచ్చన్నారు. కార్యక్రమంలో ఏరువాక శాస్త్రవేత్త శైలజా, ఎఫ్-3 సంస్థ అధ్యక్షుడు రూపని రమేష్, ప్రాజెక్టు మేనేజర్ లక్ష్మీనారాయణ, సంస్థ సభ్యులు జి.రామలింగారెడ్డి, సుధీర్‌రెడ్డి, యాదయ్య, భాస్కరాచారి, సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు స్వయం ఉపాధి

భువనగిరి టౌన్, న్యూస్‌టుడే: చెత్త సేకరణలో ఔత్సాహిక కార్మికులను భాగస్వాములు చేసి వారికి స్వయం ఉపాధి కల్పిస్తామని మున్సిపల్ కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం పట్టణంలో ఏర్పాటు చేసిన పారిశుద్ధ్య కార్మికుల అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. డ్రైవర్ కం ఓనర్ పథకం ద్వారా చెత్త సేకరణకు రాయితీపై ఆటోను పంపిణీ చేస్తామన్నారు. వాహనాల ద్వారా ఇంటింటి నుంచి చెత్తను సేకరిస్తున్న కార్మికులకు ఇకపై ప్రజలు నెలకు డబ్బులు ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. చెత్త సేకరణ బాధ్యతల నుంచి క్రమంగా మున్సిపాలిటీ తప్పుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్మికులు, జవాన్లు పాల్గొన్నారు.

నాటిన మొక్కలకు జియోట్యాగింగ్

జడ్పీ సీఈవో హనుమా నాయక్

పెన్‌పహాడ్, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ఆయా శాఖల అధికారులు సమర్థంగా అమలు చేయాలని జడ్పీ సీఈవో హనుమానాయక్ అన్నారు. గురువారం మండల పరిషత్తు కార్యాలయంలో దస్త్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హరితహారం, స్వచ్ఛభారత్ మిషన్‌పై సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతీ ఇంటికి మరుగు దొడ్డి నిర్మించుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని గ్రామాల్లో హరితహారం ద్వారా నాటిన మొక్కలను సంరక్షించేందుకు స్వచ్ఛందంగా హరిత దళం కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మండల స్థాయి అధికారులతో ప్రత్యేక కమిటీలు నెలకొల్పి హరితహారాన్ని విజయవంతం చేయాలన్నారు. హరితహారంతో నాటిన మొక్కలను ఉపాధిహామీ సిబ్బంది జియో ట్యాగింగ్ చేయాలని పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణాలు నూరుశాతం పూర్తి చేయించి బహిరంగ మల మూత్ర విసర్జన నిర్మూలన జిల్లాగా ప్రకటించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జడ్పీ సీఈవో మొక్క నాటారు. ఆయన వెంట ఎంపీడీవో అలివేలు మంగమ్మ, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ మండల పరిషత్ కార్యాలయంలో మొక్క నాటుతున్న జడ్పీ సీఈవో హనుమానాయక్

సీఎంఆర్ బియ్యం అందజేయాలి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: మిల్లర్లు ఈ నెల చివరి వరకు పూర్తిగా సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ సీవీ ఆనంద్ కోరారు. గురువారం పౌరసరఫరాల, ఎఫ్‌సీఐ, మిల్లర్లతో గురువారం నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. కస్టమ్ మిల్లింగ్ బియ్యం పూర్తిగా ప్రభుత్వానికి చేరేవరకు సిబ్బంది, అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి మిల్లర్లలతో చర్చించాలన్నారు. ఎఫ్‌సీఐ సిబ్బంది సెలవు దినాల్లోనూ విధులు నిర్వహిస్తూ కష్టమ్ మిల్లింగ్‌ను పూర్తి చేయించాలన్నారు. రైస్ మిల్లుల నుంచి బియ్యం తెచ్చిన లారీలను గంటల తరబడి నిలిపి ఉంచకుండా త్వరితగతిన దిగుమతి చేసుకునేందుకు గోదాముల బాధ్యులు చర్యలు తీసుకోవాలన్నారు. గోదాంల నుంచి సరకులను తూకం వేసి చౌకధర దుకాణాలకు పంపించాలని చెప్పారు. కాన్ఫరెన్స్‌లో డీఎస్‌వో ఉదయ్‌కుమార్, మేనేజర్ అభిషేక్, మహమూద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ స్టడీస్
భారతదేశ చరిత్ర



★ స్వామి వివేకానందుడు 'అన్ని జాతుల్లో ఉన్న పేదలే నేను విశ్వసించే ఏకైక దైవం' అని పేర్కొన్నారు.
★ 1893 లో అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన కార్యక్రమంలో స్వామి వివేకానంద హిందూ మత గొప్పతనం గురించి ప్రసంగించారు.

ప్రతిభ

'సతి' విధానాన్ని రద్దు చేసింది ఎవరు..?



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

సాంఘిక, మత సంస్కరణలు ఉద్యమాలు

1. 1828 లో బ్రహ్మసమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) దయానంద సరస్వతి
2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్
4) రాజా రామమోహన్‌రాయ్

2. బ్రహ్మ సమాజానికి కార్యదర్శిగా పని చేసిన వ్యక్తి ఎవరు?
1) కేశవ చంద్రసేన్ 2) రామచంద్ర విద్యావాగీష్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) తారాచంద్

3. రాజా రామమోహన్‌రాయ్ కృషి ఫలితంగా 1829 లో సతి విధానాన్ని రద్దు చేసింది ఎవరు?
1) విలియం జోన్స్ 2) విలియం స్లీమెన్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ డల్హౌసీ

4. రాయ్ జీవిత కథను రాసింది ఎవరు?
1) సోఫియా డాబ్సన్ కొలెట్ 2) విలియం డిగ్బీ
3) హెన్రీ డెరోజియో 4) తారాచంద్

5. బ్రహ్మధర్మం అనే గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) ద్వారకనాథ్ ఠాగూర్
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

6. 1872 లో స్వదేశస్థుల వివాహ చట్టం రావడానికి కృషి చేసిన భారతీయుడు ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) కేశవ చంద్రసేన్
3) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
4) రామచంద్ర విద్యావాగీష్

7. భారతదేశంలో తొలి కార్మిక పత్రిక 'శ్రమజీవి'ని ఎవరు స్థాపించారు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) ఆత్మారాం పాండురంగ
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

8. ఈశ్వరచంద్ర విద్యాసాగర్ కృషి ఫలితంగా చేసిన చట్టం?
1) సతి రద్దు చట్టం
2) బాల్య వివాహాల నిషేధ చట్టం
3) నరబలి రద్దు చట్టం
4) వితంతు పునర్వివాహ చట్టం

9. భారతదేశంలో తొలి వితంతు పునర్వివాహం 1856 లో ఏ నగరంలో జరిగింది?
1) రాజమండ్రి 2) కాకినాడ 3) కలకత్తా 4) బొంబాయి

10. దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించింది ఎవరు?
1) ఆత్మారాం పాండురంగ 2) ఎం.జి. రనడే
3) ఆర్.జి. భండార్కర్ 4) పండిత రమాబాయి

11. 1873 లో సాధారణ ధర్మసభను స్థాపించింది ఎవరు?
1) ఆనందమోహన్ బోస్ 2) కేశవ చంద్రసేన్
3) బాబూ శశిపాద బెనర్జీ 4) శివనాథశాస్త్రి

12. సులభ్ సమాచార్ పత్రికను నడిపింది ఎవరు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

13. వితంతు వివేకం, బెంగాల్ చరిత్ర లాంటి గ్రంథాలను రచించింది ఎవరు?
1) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
2) రాజా రామమోహన్‌రాయ్
3) కేశవ చంద్రసేన్ 4) శశిపాద బెనర్జీ

14. దేవదాసీ వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసింది ఎవరు?
1) కేశవ చంద్రసేన్
2) రఘుపతి వెంకటరత్నం నాయుడు
3) కందుకూరి వీరేశలింగం 4) సత్యమూర్తి

15. బొంబాయిలో 'శారదాసదన్'ను స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే
2) పండిత రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) ఉన్నవ లక్ష్మీబాయమ్మ

16. 'లోకహితవాది'గా పేరొందిన వ్యక్తి ఎవరు?
1) రఘుపతి వెంకటరత్నం 2) రఘుపతి వెంకయ్య
3) కందుకూరి వీరేశలింగం
4) గోపాల్ హరిదేశ్‌ముఖ్

మీ అభిప్రాయాలు పంపాల్సిన ఈమెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

17. కిందివారిలో విభిన్నమైన వారిని గుర్తించండి.
1) డి.కె. కార్వే 2) ఆత్మారాం పాండురంగ
3) ఎం.జి. రనడే 4) ఆర్.జి. భండార్కర్

18. 'వేదాలకు మరలండి' అనే నినాదాన్ని ఇచ్చినవారు?
1) స్వామి వివేకానంద 2) స్వామి విరజానంద
3) స్వామి దయానంద 4) రాజా రామమోహన్‌రాయ్

19. దయానంద సరస్వతికి సంబంధించి సరికానిది ఏది?
1) సత్యార్థ ప్రకాశిక గ్రంథాన్ని రచించారు
2) సాంఘిక శుద్ధి ఉద్యమాన్ని నడిపారు
3) బోధనలు హిందీలో, రచనలు సంస్కృతంలో సాగాయి
4) అన్నీ సరైనవే

20. ఆర్య సమాజ గురుకులశాఖ ప్రధాన కేంద్రం ఏది?
1) కేదారినాథ్ 2) హరిద్వార్
3) లాహోర్ 4) గంగోత్రి

21. దయానందుడి అనంతరం ఆర్య సమాజాన్ని నడిపింది, నాయకత్వం వహించింది ఎవరు?
1) లాలా లజపతిరాయ్ 2) లాలా హంసరాజ్
3) స్వామి విరజానంద 4) స్వామి శ్రద్ధానంద

22. 'పురోహితులు మహా అపవిత్రులు, పండితులు పురోహితుల కన్నా భ్రష్టులు, అజ్ఞానులు' అన్నదెవరు?
1) స్వామి శ్రద్ధానంద 2) లాలా లజపతిరాయ్
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎం.జి. రనడే

23. దయానంద్ ఆంగ్లో వైదిక కళాశాలను ఎక్కడ స్థాపించారు?
1) హరిద్వార్ 2) లాహోర్
3) పెషావర్ 4) అడయార్

24. 'నదులన్నీ సముద్రంలో కలిసినట్లే, మతాలన్నీ భగవంతుడిలో విలీనమవుతాయి' అన్నదెవరు?
1) స్వామి దయానంద 2) స్వామి వివేకానంద
3) రామకృష్ణ పరమహంస 4) అనిబిసెంట్

25. 'ప్రబుద్ధ భారత్' అనే ఆంగ్ల పత్రికను నిర్వహించింది ఎవరు?
1) స్వామి వివేకానంద 2) రామకృష్ణ పరమహంస
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కేశవ చంద్రసేన్

26. 1878 లో సాధారణ బ్రహ్మ సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) శివనాథశాస్త్రి 2) ఆనంద్‌మోహన్ బోస్
3) 1, 2 4) ఎవరూ కాదు

27. 1875 లో అమెరికాలోని ఏ నగరంలో దివ్యజ్ఞాన సమాజాన్ని స్థాపించారు?
1) శాన్‌ఫ్రాన్సిస్కో 2) వాషింగ్టన్
3) న్యూయార్క్ 4) మిసిసిపి

28. అలీఘర్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్
2) నవాబ్ అబ్దుల్ లతీఫ్
3) ధర్మనిజామి 4) షరియతుల్లా

29. 'సుందర భారత వధువుకు హిందువులు, ముస్లింలు రెండు కన్నుల లాంటి వారు' అన్నదెవరు?
1) జిన్నా 2) సయ్యద్ అహ్మద్‌ఖాన్
3) మహ్మద్ ఇక్బాల్ 4) మౌలానా అబ్దుల్ కలాం

30. నామ్‌ధారీ ఉద్యమానికి నాయకుడు ఎవరు?
1) భాయి దయాల్‌సింగ్ 2) భాయి దర్బార్‌సింగ్
3) భాయి రాంసింగ్ 4) భాయి సుందర్‌సింగ్

31. ఆత్మగౌరవ ఉద్యమాన్ని ప్రారంభించిందెవరు?
1) పి. త్యాగరాయ చెట్టి 2) జ్యోతిరావు పూలే
3) రామస్వామి నాయకర్ 4) అంబేడ్కర్

32. 'ఒకే మతం, ఒకే కులం, ఒకే దైవం' అనే విధానాన్ని ప్రచారం చేసింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) స్వామి దయానంద సరస్వతి
3) స్వామి వివేకానంద 4) ఎవరూ కాదు

33. 1924 లో వైకోం సత్యాగ్రహాన్ని నిర్వహించింది?
1) అంబేడ్కర్ 2) జ్యోతిరావు పూలే
3) నారాయణగురు
4) పెరియార్ రామస్వామి నాయకర్

34. 'గులాంగిరి' గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) బి.ఆర్. అంబేడ్కర్
3) భాగ్యరెడ్డి వర్మ 4) ఓంప్రకాశ్ వాల్మీకి

35. 1848 లో తొలి బాలికా పాఠశాలను ఎక్కడ ప్రారంభించారు?
1) రాజమండ్రి 2) ధవళేశ్వరం
3) బొంబాయి 4) పుణె

36. 'తహజీబ్ ఉల్ అఖ్లాక్' అనే పత్రికను ఎవరు నిర్వహించారు?
1) నవాబ్ అబ్దుల్ లతీఫ్ 2) థియోడర్ బెక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) సయ్యద్ అహ్మద్‌ఖాన్

37. 'నేను సోషలిస్ట్‌'ని అని ప్రకటించుకున్న తొలి భారతీయుడు ఎవరు?
1) ఎం.ఎన్. రాయ్ 2) జయప్రకాశ్ నారాయణ్
3) స్వామి వివేకానంద 4) సుభాష్ చంద్రబోస్

38. రహస్య సిద్ధాంతం అనే గ్రంథాన్ని రచించింది?
1) అనిబిసెంట్ 2) జిడ్డు కృష్ణమూర్తి
3) జి.ఎస్. అరుండేల్ 4) మేడం బ్లావెట్‌స్కీ

39. వేద సమాజాన్ని దక్షిణ భారత బ్రహ్మ సమాజంగా రూపొందించింది ఎవరు?
1) మన్నవ బుచ్చయ్య పంతులు
2) కందుకూరి వీరేశలింగం
3) శ్రీధరనాయుడు 4) దేశిరాజు పెదబాపయ్య

40. అకాళీదళ్‌ను ఎప్పుడు స్థాపించారు?
1) 1910 2) 1920 3) 1924 4) 1930

41. సమాధులు, స్మశానాలను ధ్వంసం చేస్తూ, కసాయి వారిని హత్య చేసిన సిక్కు ఉద్యమం ఏది?
1) నామ్‌ధారీ 2) నిరంకారీ 3) కూకా 4) అకాళీదళ్

42. 1888 లో బొంబాయిలో మహాత్మ బిరుదుతో సత్కారం అందుకున్న వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) జ్యోతిరావు పూలే
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎవరూ కాదు

43. 'కుడి అరసు' అనే వారపత్రికను నడిపింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) రామస్వామి నాయకర్
3) నారాయణ గురు 4) అంబేడ్కర్

44. 1901 లో కోరేగావ్ రైల్వేస్టేషన్‌లో కులవివక్ష ఎదుర్కొన్న వ్యక్తి ఎవరు?
1) అంబేడ్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) భాగ్యరెడ్డి వర్మ

45. 'జుఠాన్' అనే పేరుతో ఆత్మకథను రాసుకున్నది ఎవరు?
1) అంబేడ్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) రామస్వామి నాయకర్

46. 1944 లో ద్రవిడ కజగం (DK) పార్టీని స్థాపించింది?
1) రామస్వామి నాయకర్ 2) అన్నాదురై
3) కరుణానిధి 4) పి. త్యాగరాయ చెట్టి

47. కులప్రసక్తి లేని దేవాలయాలను నిర్మించింది ఎవరు?
1) రామస్వామి నాయకర్ 2) రామానుజాచార్యులు
3) రామానందుడు 4) నారాయణ గురు

48. 'శ్రామిక కులాలైన శూద్రులు, అంటరాని కులాలైన అతి శూద్రులు కలిసి పోరాడితేనే కుల వివక్ష పోతుంది' అన్నదెవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేడ్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) బాతుల వెంకట్రావ్

49. 1873 లో సత్యశోధక సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేడ్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) నారాయణ గురు

50. 1903 లో 'నారాయణ ధర్మ పరిపాలనా యోగం' సంస్థను స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్
4) స్వామి దయానంద సరస్వతి

51. ఎగువ కులంలో సంస్కరణోద్యమాన్ని ప్రారంభించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్ 4) అంబేడ్కర్

52. ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించింది ఎవరు?
1) అంబేడ్కర్ 2) సుభాష్ చంద్రబోస్
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) లార్డ్ అట్లీ

53. రాజా రామమోహన్‌రాయ్ మరణానంతరం ఎవరి ఆర్థిక సహకారంతో బ్రహ్మ సమాజాన్ని నిర్వహించారు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) రామచంద్ర విద్యావాగీష్ 4) ద్వారకనాథ్ ఠాగూర్

54. 1929 నాటి శారదా చట్టం ప్రకారం బాలికలు, బాలుర వివాహ వయసెంత?
1) 12, 14 2) 14, 16 3) 18, 21 4) 10, 12

55. పాట్నా, కలకత్తాల్లో ముస్లిం పాఠశాలలు (మదర్సాలు) స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే 2) రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) రోకియా సఖావత్

56. యంగ్ బెంగాల్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) హెన్రీ డెరోజియో 2) రాజా రామమోహన్‌రాయ్
3) డేవిడ్ హేర్ 4) అలెగ్జాండర్ డఫ్

57. కింది అంశాలను జతపరచండి.
i) సంవాద కౌముది a) కేశవ చంద్రసేన్
ii) సులభ్ సమాచార్ b) రాజా రామమోహన్‌రాయ్
iii) తత్వబోధిని c) రఘుపతి వెంకటరత్నం
iv) బ్రహ్మ ప్రకాశిక d) దేవేంద్రనాథ్ ఠాగూర్
1) i-a, ii-b, iii-c, iv-d 2) i-b, ii-a, iii-d, iv-c
3) i-d, ii-c, iii-b, iv-a 4) i-c, ii-d, iii-a, iv-b

58. సంగత్‌సభ (సంగీత సభ)ను ప్రారంభించింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) దేవేంద్రనాథ ఠాగూర్ 3) కేశవ చంద్రసేన్
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

జవాబులు

1-4	13-1	25-1	37-3	49-1
2-4	14-2	26-3	38-4	50-2
3-3	15-2	27-3	39-3	51-2
4-1	16-4	28-1	40-2	52-1
5-1	17-1	29-2	41-3	53-4
6-2	18-3	30-3	42-2	54-2
7-1	19-2	31-3	43-2	55-4
8-4	20-2	32-4	44-1	56-1
9-3	21-4	33-4	45-2	57-2
10-2	22-3	34-1	46-2	58-3.
11-3	23-2	35-4	47-4	
12-2	24-3	36-4	48-1	

1. Recently State-owned oil firms IOC, BPCL and HPCL signed an agreement to jointly set up the world's largest refinery and petrochemical complex in:
   a) Maharashtra b) Gujarat
   c) Rajasthan d) Karnataka
2. Recently in an attempt to reduce the number of deaths of endangered wildlife in Thar Desert, new "rescue wards" have come up in the far-flung rural areas of Jodhpur. Thar Desert does not lie in:
   a) Gujarat b) Haryana
   c) Madhya Pradesh d) Punjab
3. Recently Reserve Bank of India has put which bank under prompt corrective action (PCA) due to a sharp increase in bad loans?
   a) Union Bank of India
   b) Central Bank of India
   c) United Bank of India d) IDBI Bank
4. Recently India has decided for the first time to place a dedicated cell to promote investments of which country in India?
   a) Canada b) USA
   c) Australia d) Russia
5. The National Physical Laboratory (NPL), part of the Council of Scientific & Industrial Research and the only agency in India that is authorised to maintain Indian Standard Time (IST). It is located in:
   a) Mumbai b) Allahabad
   c) New Delhi d) Kolkata
6. Recently a team of experts at the Indian Institute of Technology - Kharagpur has fashioned a hybrid material based on silk protein called:
   a) Silk Lyptonn b) Silk Fibroin
   c) Silk Ranyon d) Silk Tinyton
7. Recently the Ministry of Health and Family Welfare has launched 'IDCF' in order to intensify efforts to reduce child deaths due to:
   a) Diphtheria b) Tuberculosis
   c) Diarrhoea d) Tetanus
8. Who has been appointed as India's ambassador to the European Union (EU) in June 2017?



   a) Gaitri Issar Kumar
   b) Ajit Vinayak Gupte
   c) Reenat Sandhu
   d) Ranjan Deepak
9. The government is set to roll out the 'Mission Parivar Vikas' programme to improve family planning services in how many districts of India?
   a) 56 b) 78 c) 104 d) 146
10. Name the 1st Indian woman who has been elected as member of International Tribunal for the Law of the Sea (ITLOS)?
    a) Sumedha Puri b) Anandita Razdan
    c) Koel Agrahari d) Neeru Chadha
11. Recently Anglo American's diamond unit De Beers launched the world's largest diamond exploration vessel off the coast of:
    a) South Africa b) Chile
    c) Namibia d) Egypt
12. Recently the Asian Infrastructure Investment Bank (AIIB) approved it's first-ever equity investment, worth .... to catalyze private capital for infrastructure projects in India.
    a) $ 70 million b) $110 million
    c) $150 million d) $230 million
13. Who was the first Indian woman driver competed in one of the highest classes of Formula racing in the country at the upcoming JK Tyre-FMSCI National racing championship?



    a) Radha Menon b) Aprajita Sehgal
    c) Mira Erda d) Ritu Das

★ Which among the following space organizations revealed 10 new rocky, Earth-sized planets that could potentially have liquid water and support life in June 2017? *Ans: c*
  a) Indian Space Research Organisation (ISRO)
  b) Japan Aerospace Exploration Agency (JAXA)
  c) National Aeronautics and Space Administration (NASA)
  d) Russian Federal Space Agency (RFSA)

ప్రతిభ

Tiger State of India is...

14. According to the study by UK-based Money Super Market what is the present rank of India in survey of nations with the lowest global environmental impact?
    a) 34th b) 46th c) 57th d) 75th
15. Who is not among the three countries that will participate in Malabar 2017, a joint mid-summer exercise aimed at addressing shared threats to maritime security in the Indo-Asia Pacific region?
    a) Japan b) USA
    c) Indonesia d) India
16. David Grossman has won the Man Booker International Prize for his novel "A Horse walks into a bar". David Grossman belongs to:



    a) Uganda
    b) Canada
    c) Australia d) Israel
17. Recently the government, through a notification amending a prevention of money laundering law, has made it mandatory to provide Aadhaar to open a bank account and to conduct a transaction of .... or more.
    a) Rs.20,000 b) Rs.50,000
    c) Rs.1,00,000 d) Rs.2,50,000
18. According to Environment Minister Dr. Harsh Vardhan, India is committed to achieve Land Degradation Neutrality by the year:
    a) 2020 b) 2025 c) 2030 d) 2050
19. Recently which of the following country ratified automatic exchange of financial account information with India and 40 other jurisdictions to facilitate immediate sharing of details on suspected black money?
    a) Belarus b) Switzerland
    c) Russia d) USA
20. In order to boost G&J sector in the region Gem & Jewellery Training Institute, a first of its kind in Southern India is to be set up in:
    a) Kochi b) Palakkad
    c) Udupi d) Mangalore
21. In an attempt to keep India's regional navigation satellite system fully operational, ISRO is preparing to launch a back-up for IRNSS-1A, one of the seven satellites in the constellation. What is the name of its regional navigation satellite system?
    a) GAGAN b) NavIC
    c) Galileo d) None of the above
22. Recently which of the following countries's scientists have found that using blue-green algae and light to trigger photosynthesis could help treat cardiac disease, the top cause of death globally?
    a) Japan b) Germany
    c) USA d) China
23. Recently P.N.Bhagwati passed away. He was the:
    a) Former Chief Election Commissioner of India
    b) Former Chief Justice of India
    c) Former Indian cricket test team captain
    d) First Chief Information Commissioner of India

Current Affairs

24. Gorkha Janmukti Morcha has been in the news, because it has been campaigns for the creation of a separate state Gorkhaland within India, out of districts in the north of which of the following states of India?
    a) Tamil Nadu b) West Bengal
    c) Uttar Pradesh d) Madhya Pradesh
25. Dr. Mahesh Sharma, Minister of State (Independent charge) for Culture & Tourism launched the implementation of the "National Mission on Cultural Mapping of India' at:
    a) Mathura, Uttar Pradesh
    b) Chitradurga, Karnataka
    c) Tiruchirapalli, Tamil Nadu
    d) Kurnool, Andhra Pradesh
26. How many new Post Office Passport Seva Kendras (POPSKs) has been launched by Government of India in June 2017?
    a) 50 b) 149 c) 100 d) 500
27. Which is the country's first public transport system to reserve jobs for members of the third gender people in June 2017?
    a) Kolkata Metro b) Hyderabad Metro
    c) Kochi Metro d) Delhi Metro
28. Sardar Sarovar Dam is being built on which of the following rivers?
    a) Tapi b) Krishna
    c) Narmada d) Godavari
29. Which of the following states of India is poised to fortify its position as the "Tiger State of India" with major reserves indicating an increase in the tiger population as per the annual census completed recently?
    a) Karnataka b) Assam
    c) Gujarat d) Rajasthan
30. The Indian Space Research Organisation (ISRO) has progressed to the testing of subsystems in the development of a semi-cryogenic engine for rockets with heavier payload capacity. The semi-cryogenic engine uses a combination of which of the following as propellants?
    a) Liquid oxygen (LOX)
    b) Refined kerosene (Isrosene)
    c) Solid lithium (SLM)
    d) Both (a) and (b)
31. Who among the following won the doubles title in the $60,000 ITF women's tennis tournament in June 2017?
    a) Prarthana Thombare and Kotomi Takahata
    b) Prarthana Thombare and Natcharee Teerachodjiranon
    c) Prarthana Thombare and Yu-Yun Li
    d) Prarthana Thombare and Natasha Sengphrachanh

32. Right to Information Act reveals that the Election Commission of India had ordered registration of FIR against the Chief Minister and others for alleged electoral malpractices during the Dr. Radhakrishnan Nagar by-election of which of the following states?
    a) Tamil Nadu b) West Bengal
    c) Goa d) Karnataka
33. A Street in Thuruthi ward of Kasaragod municipality that was recently named 'Gaza', a reference to the disputed strip of land between which of the following countries?
    a) Israel and Egypt b) Israel and Syria
    c) Israel and Libya d) Israel and Jordon
34. Which among the following Palaces has becomes first Indian building to get trademark in June 2017?
    a) Mysore Palace b) Taj Mahal Palace
    c) Nizam Palace
    d) Raja Maharanjith Singh Palace
35. The 106th Session of International Labour Conference (ILC) was held from 5-16th June 2017 in:
    a) USA b) South Africa
    c) Switzerland d) Norway
36. How many member countries are there in the Asian Infrastructure Investment Bank?
    a) 80 b) 10 c) 50 d) 40
37. Reserve Bank of India said its internal advisory committee (IAC) had identified 12 accounts, which account for .... % of non-performing assets of the Indian banking system for immediate resolution under the Insolvency and Bankruptcy Code (IBC).
    a) 30 b) 25 c) 20 d) 15
38. The 'Make in India' initiative unveiled by Prime Minister Narendra Modi in 2014, provided the supply side intervention(s) of which of the following?
    a) FDI reforms
    b) Ease of doing business
    c) Scaling up physical infrastructure and competitive federalism
    d) All of the above
39. Which among the following country's cricket team has won its maiden ICC Champion Trophy in June 2017?
    a) India b) England
    c) Pakistan d) South Africa
40. Who among the following won the Indonesia Open men's singles trophy in June 2017?
    a) Sai Praneeth b) Son Wan Ho
    c) Kidambi Srikanth d) Kazumasa Sakai

Key

1-a	10-d	19-b	28-c	37-b
2-c	11-c	20-c	29-a	38-d
3-b	12-c	21-b	30-d	39-c
4-d	13-c	22-c	31-a	40-c
5-c	14-d	23-b	32-a	
6-b	15-c	24-b	33-a	
7-c	16-d	25-a	34-b	
8-a	17-b	26-b	35-c	
9-d	18-c	27-c	36-a	

హాయ్ బుజ్జీ!!

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Puff = ఊదుట, ఉబ్బు
- కలహం = పోట్లాట

నవ్వుల జల్లులు!

శీను: అమ్మా! పక్కింటాంటీ ఏంటీ, కుర్చీ పట్టుకుని నీ వెనకే తిరుగుతోంది?
తల్లి: నేను కట్టుకున్నది ఆవిడ పట్టుచీరలే!

- తోట తిరుపతిరావు, *విశాఖపట్నం*

తల్లి: గోడను అలా భూతద్దం పెట్టి చూస్తున్నావేంటి?
బిట్టు: నువ్వే కదమ్మా గోడలకు చెవులుంటాయన్నావు. అందుకే వెతుకుతున్నా!

- మంగళపెల్లి కొమురయ్య, *తొర్రూరు*

చిలిపి ప్రశ్న

పరుగులు ఎక్కడ తీస్తారు?

- ఎం. నాగభూషణం, *మహబూబ్‌నగర్*

లంచ్‌బాక్స్‌లు చూడండి... తినడం కుదరదండి!

స్కూలుకు పుస్తకాలతో పాటు తప్పకుండా తీసుకుపోయేదేంటి? ఒక్క నిమిషం ఆలోచించైనా టిఫిన్ బాక్స్ అని చెప్పేస్తాం. ఎందుకంటే అది కూడా మనం బడికి తీసుకుపోయే వాటిల్లో ముఖ్యమైంది. అందుకే ఇష్టమైన కార్టూన్‌పాత్రల బొమ్మలతో, రంగు రంగుల్లో మనకు నచ్చిన ఆకారాల్లో ఉన్న డబ్బాలను కొనుక్కుంటాం. సరేగానీ ఇదంతా ఇప్పుడెందుకు అనే సందేహం వచ్చిందా?

- రకరకాల భోజన డబ్బాలతో ఉందో ప్రదర్శనశాల. పేరు 'లంచ్‌బాక్స్ మ్యూజియం'. అతి పెద్దది కూడా. చూడాలంటే అమెరికా జార్జియాలోని కొలంబస్‌కు వెళ్లాల్సిందే.
- ఇందులో అడుగుపెట్టగానే ఒకటి కాదు రెండు కాదు వరుసల్లో పేర్చిన బోలెడు డబ్బాలు కనిపిస్తాయి. వీటి సంఖ్య దాదాపు 3,500. ప్లాస్టిక్, మెటల్ వంటి రకరకాల పదార్థాలతో చేసినవి ఇవన్నీ.
- అలెన్ ఉడాల్ అనే తాతయ్య సేకరించి పెట్టారీ డబ్బాలన్నింటినీ. 1990 నుంచి ఈ పని మొదలుపెట్టాడట. అలా ఆనాటి డబ్బాల నుంచి అంటే మన నాన్నలు బడికి తీసుకెళ్లిన వాటి నుంచి ఇప్పటి కొత్తరకం లంచ్‌బాక్స్‌ల వరకూ చూడొచ్చు.



మీకు తెలుసా?

- పనిచేసే దగ్గరకు డబ్బాలో భోజనం తీసుకెళ్లే పద్ధతి 200 సంవత్సరాల క్రితమే మొదలైంది.
- 1950 నుంచి 1970ల్లో టిఫిన్ - లంచ్ బాక్స్‌ల అలవాటు ఎక్కువగా పెరిగిందట. రకరకాల అలంకరణలతో మార్కెట్లోకి వచ్చాయట.

> నీకో లక్ష్యం ఉండటమే కాదు, దాన్ని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సాధించుకునేలా వ్యూహ నైపుణ్యం కూడా ఉండాలి
>
> **- అబ్దుల్ కలాం**

ఎటు చదివినా ఒకటే!

BUSH SAW
SUNUNU SWASH
SUB.

ఐదు తేడాలు కనుక్కోండి





పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

Z	B	W	K	X	B	R	V	P	L	A	E	V	O	Z
J	P	R	A	J	V	U	O	E	Y	D	R	T	Q	T
P	C	A	L	E	C	N	A	D	U	O	U	B	G	Q
R	I	W	R	A	U	I	F	F	V	X	T	O	K	T
O	S	S	F	T	W	V	G	C	E	D	U	I	R	H
G	U	Q	D	Y	Y	E	A	D	K	A	F	K	E	P
R	M	A	C	N	G	R	O	C	O	L	L	E	G	E
A	L	Z	A	O	E	S	D	A	N	G	S	C	W	A
M	O	Y	R	W	S	I	O	Z	W	T	U	T	S	K
M	O	Q	D	K	N	T	R	B	O	N	C	X	Y	D
X	H	P	S	N	E	Y	H	F	G	R	C	E	S	F
W	C	H	E	N	O	I	T	A	R	B	E	L	E	C
N	S	R	K	V	A	S	G	I	F	T	S	C	U	A
A	B	I	B	G	D	X	C	W	W	R	S	P	K	P
W	A	W	A	R	D	S	S	P	E	C	I	A	L	E

SUCCESS, FUTURE, PROUD, PARTY, GIFT, DINNER, DANCE, GOWN, MUSIC, FRIENDS, CARDS, CELEBRATION, SPECIAL, COLLEGE

సరదా వాక్యాలు

కింది ఖాళీల్లో సరైన శరీర భాగాల పేర్లు రాస్తే వాక్యాలు అర్థవంతం అవుతాయి.

1. ☐☐ ప్రాణం తోకకు వచ్చింది.
2. ☐☐☐ వాసిలో ప్రమాదం తప్పింది.
3. ☐☐ మంచిదైతే ఊరు మంచిదవుతుంది.
4. ☐☐☐ చించుకుంటే కాళ్లమీద పడినట్టు
5. ☐☐ బంధం ఎంతో గొప్పది
6. ☐☐☐☐లో వైకుంఠం చూపించినట్టు
7. ☐☐☐కాలాక ఆకులుపట్టుకున్నా లాభం లేదు

- ఆర్. టీనా శ్రీభవిష్య, *విజయనగరం*

మంచు గడ్డలు మునగవెందుకు?

ప్రశ్న: మంచు గడ్డలు నీటిలో ఎందుకు మునగవు?

- బి. రాజేశ్వర్, *పాన్కల్*

జవాబు: ఏయే ద్రవాల్లో ఏయే పదార్థాలు మునుగుతాయో లేదా తేలుతాయో తెలిపే ప్లవన సూత్రాలు పాఠ్యపుస్తకాల్లో ఉన్నాయి. ఒక ద్రవపు సాంద్రత కన్నా అందులో పడిన వస్తువు సాంద్రత తక్కువైతే ఆ పదార్థం తేలుతుందని ఎక్కువైతే మునుగుతుందని, సమానమైతే మునగకుండా తేలకుండా మధ్యలో వేలాడుతుందని ఆ సూత్రాలు తెలుపుతాయి. నీటి సాంద్రతకన్నా మంచు గడ్డ సాంద్రత తక్కువ. అందువల్లే మంచు గడ్డలు నీటిపై తేలుతున్నాయి. ప్రకృతిరీత్యా ఈ ధర్మం ఉండటం వల్లే చాలా తక్కువ ఉష్ణోగ్రత ఉన్న ధ్రువ ప్రాంతాలు, చలి ప్రాంతాల్లో ఉన్న సముద్రపు నీటిపై మంచుగడ్డలు ఉన్నా, కింద ఉన్న నీరు ద్రవరూపంలో ఉండటం వల్ల జలచరాలు బతుకుతున్నాయి. మరో తమాషా ఏంటంటే పైన మంచు గడ్డల బరువు వల్ల కిందున్న నీరు గడ్డకట్టే లక్షణం ఇంకా తగ్గిపోయి ద్రవ రూపంలోనే ఉంటుంది.



- ప్రొ॥ ఎ.రామచంద్రయ్య, *నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)*

ఒక్కటి చాలు

ఆధారాలతో తెలుగు పదాలు రాయండి

1. Mother ☐ త
2. Lid ☐ త
3. Donor ☐ త
4. Swim ☐ త
5. Grandfather ☐ త
6. Crab ☐ త
7. Pair ☐ త

జవాబులు: **చిలిపిప్రశ్న:** నేలపైన! **సరదా వాక్యాలు :** 1. తల 2. వెంట్రుక 3. నోరు 4. కడుపు 5. పేగు 6. అరచేతి 7. చేతులు **ఒక్కటి చాలు:** 1. మాత 2. మూత 3. దాత 4. ఈత 5. తాత 6. పీత 7. జత **ఐదు తేడాలు కనుక్కోండి:** ఎలుగు తోక, నోరు, పెంగ్విన్ కాలు, రెక్క, గొడుగు

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

మూసీ నదికి ఇరువైపులా మొక్కలు నాటాలి

భూదాన్‌పోచంపల్లి, న్యూస్‌టుడే: మూసీనదికి ఇరువైపులా మొక్కలను నాటేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డీఆర్డీవో వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని పిలాయిపల్లి గ్రామంలో మొక్కలను నాటడానికి అనువైన ప్రదేశాలను గురువారం అయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని చెరువు గట్లపై ఈత, ఖర్జూర మొక్కలు నాటేందుకు ప్రణాళికలు పూర్తిచేశామన్నారు. మూసీనదికి ఇరువైపులా నాటే మొక్కలను అధికారులు సమకూర్చుతారని చెప్పారు. గ్రామాలను హరిత వనాలకు తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో డి.వి.రెడ్డి, ఏఈఎస్ కృష్ణప్రియ, ఎంపీడీవో నరేందర్‌రెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

మూసీలో గల్లంతైన వ్యక్తి మృతి?

భూదాన్‌పోచంపల్లి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పిలాయిపల్లిలో బుధవారం ఉదయం మూసీ నది ప్రవాహంలో కొట్టుకుపోయిన వ్యక్తి అబ్దుల్ రజాక్ తనదీ (45) మృతి చెంది ఉంటారని ఎస్సై రాఘవేందర్‌గౌడ్ అనుమానం వ్యక్తం చేశారు. గురువారం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని కొల్లాపూర్ జిల్లాలోని ఇచ్చల్ కరంజి గ్రామానికి చెందిన అబ్దుల్ రజాక్ తనదీ (45) హయత్‌నగర్ మండలం వామన్ టెక్స్ ప్రింట్ పరిశ్రమలో డైయింగ్ విభాగంలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నారు. మేడ్చల్ మండలం ఘట్‌కేసర్ మండలం ఎన్‌ఎఫ్‌సీ నగర్‌లోని కాలనీలో గదిని అద్దెకు తీసుకొని నివాసం ఉంటున్నారు. రోజు ద్విచక్రవాహనంపై మూసీ నది మీదుగా పరిశ్రమలో విధుల నిర్వహణకు రావాల్సి ఉంటుంది. బుధవారం రోజూ మాదిరిగా ద్విచక్ర వాహనంపై వస్తుండగా పిలాయిపల్లి వద్ద మూసీనది ఉద్ధృతిలో ద్విచక్రవాహనంతో పాటు అతను ప్రవాహంలో కొట్టుకు పోయినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అప్పటి నుంచి ఆ వ్యక్తి చరవాణి పనిచేయడం లేదు. రజాక్ ఆచూకీ ఇంతవరకు లభించకపోవడంతో అతను మృతిచెందినట్లుగా భావిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ప్రత్యక్ష సాక్షి, మృతుడి సోదరుడు చెప్పిన ఆనవాలు సరిపోవడంతో నదిలో కొట్టుకు పోయినవ్యక్తి రజాక్‌గా అతడి సోదరుడు అహ్మద్ రహమాన్ తనదీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ధనాభివృద్ధికి శ్రావణ శుక్రవారం రోజు ఏం చేయాలి? వాస్తు దోషాలను సులభంగా తొలగించుకోవడం ఎలా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: నువ్వే కావాలి (తరుణ్, రిచా).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'కాజూ మటర్ పన్నీర్', మీచేతి వంట 'బీట్‌రూట్ కుర్మా', 'గోబీ పుదీనా రైస్', జస్ట్ ఎ మినిట్ 'కొబ్బరి నువ్వుల బర్ఫీ' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: వీర (రిపీట్), 05-30: ఆడాళ్లా మజాకా! (హైదరాబాద్ - సఫిల్‌గూడ అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో...), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: కంప్లీట్ కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం..

ఈటీవీ ప్లస్

ఉదయం

11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 గీత...సుబ్రమణ్యం రిపీట్
01:15 ఎవడి గోల వాడిదే రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పటాస్ పంచెస్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్ రిపీట్
09:00 పటాస్ రిపీట్
09:30 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
09:45 టాప్స్
10:00 గీత...సుబ్రమణ్యం
10:15 ఎవడి గోల వాడిదే
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా.5:00 రా.11:00)
- ★ ఆయుష్ (ఉ.6:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా.10:30,11:30)
- ★ హెల్దీ & టేస్టీ – హెల్దీ డయాబెటిక్ (ఉ.7:30)
- ★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ - (ఉ.8:30, మ.1:00, సా.6:00, రా.8:30)
- ★ డా. ఈటీవీ – (ఉ.9:00, 11.00, మ.3:30, రా.7:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ.9:30)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (ఉ. 10:00)
- ★ ఆరోగ్యమస్తు - (ఉ.10:30, మ.1:30, 3:00, రా.9:00)
- ★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
- ★ హోమియో - (మ.2:00, రా.7:00)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ.2:30, సా.4:00, రా.9:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరగారి దొంగ పెళ్ళాం (కృష్ణ, విజయశాంతి), 10-00: మార్నింగ్ షో: అమరజీవి(ఏన్నార్,జయప్రద), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అమ్మో ! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: చట్టం (రాంకీ, విజయశాంతి), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తపోతన (నాగయ్య), 10-00: సెకండ్ షో: అల్లుడుగారూ జిందాబాద్ (శోభన్‌బాబు).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – రాగి నువ్వుల కజ్జికాయలు & వామాకు నువ్వుల బజ్జీ, ఉ.9.30: పిండివంటలు, ప్రసాదాలు – నవరతన్ లడ్డు & గుమ్మడిపండు చలిమిడి, ఉ.10.00, రా.7:00: అతిథి – మీ ఇంటింటి నేస్తం, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హోమ్ మేడ్ సెరిలాక్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – పీనట్ బట్టర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - గోధుమ ప్రసాదం & పూర్ణం బూరెలు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - నువ్వుల పప్పు చెక్కలు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – చంద్రకాంత గవ్వలు, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బంగాళదుంప పర్వల్ కూరగాయల వేపుడు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ గోబీ గార్లిక్, మ.1.00: వావ్ ఏమి రుచి (జర్మన్ క్యూసైన్) – కోకోనట్ కర్రీ ఫ్రైడ్ చికెన్ & స్టిర్ ఫ్రైడ్ వెజిటబుల్స్ ఇన్ కోకోనట్ మిల్క్, మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) మొక్కజొన్న పొట్లాలు, మ.1.45, రా.7.30: రోడ్ సైడ్ రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – చికెన్ స్ట్రిప్స్ (ఒవెన్ స్పెషల్), మ.2.30: చోటా షెఫ్ – శెనగపప్పు పాయసం, సా.5.15: స్నాక్స్ – గుమ్మడి బిల్లలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, కొల్హాపూర్, మహారాష్ట్ర, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ(రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^{0}, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ మహంకాళి దేవాలయం, తూప్రాన్, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 11-08-2017

(SVBC) **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - మహాలక్ష్మి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 00-00 లలితాసహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 మహాలక్ష్మి వైభవం - ప్రవచనం - చక్రవర్తి రంగనాథ్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుచూర్, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కల్యాణోత్సవం, 08-00 భక్తుల అనుభవాలు, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - పెద్దింటమ్మవారు - కొల్లేటికొండ, 09-30 శ్రీ దేవీ సప్తశతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం

(భక్తి TV) **ఉదయం:** 06-00 శ్రీలక్ష్మీ అభిషేకం (లైవ్), 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రావణ శుక్రవార వైభవం (లైవ్), 09-00 లక్ష్మీ కటాక్షం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 శ్రీ లలితాసహస్రం, 06-00 శ్రీపురం గోపూజ (లైవ్), **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

(Zee తెలుగు) **ఉదయం:** 07-30 అభిషేకం, 08-00 సినిమా: బ్రదర్స్, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: సౌఖ్యం.

(maa) **ఉదయం:** 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: చంద్రముఖి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 03-30 సినిమా: మనమంతా, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

(GEMINI) **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శ్వేతనాగు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: దిల్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: దృశ్యం.

(HBO SIMPLY THE BEST.) **ఉదయం:** 06-00 న్యూ ఇయర్స్ ఈవ్, 08-18 లైట్స్ అవుట్, 09-42 ఫుల్ మెటల్ జాకెట్, 11-27 టీనేజ్ మూటెంట్ నింజా టర్టెల్స్, **మధ్యాహ్నం:** 01-22 స్టార్ ట్రెక్ ఇంటూ డార్క్‌నెస్, 03-46 స్టెప్ అప్, **సాయంత్రం:** 05-27 షావోలిన్ సాకర్, 07-08 విస్కీ టాంగో ఫాక్స్‌ట్రాట్, **రాత్రి:** 09-00 కుంగ్ ఫూ పాండా 2.

పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణ

పత్తి సాగులో సమస్యగా మారి, దిగుబడులను ప్రభావితం చేస్తున్న చీడపీడలను గుర్తించి సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపడితే సాగు ఖర్చులు తగ్గడమే కాకుండా దిగుబడులు పెరిగి లాభాలు ఆర్జించవచ్చని దుగ్గొండి వ్యవసాయాధికారి దయాకర్ తెలిపారు. బీటీ పత్తి సాగులోకి వచ్చాక కాయతొలిచే పురుగుల ఉధృతి తగ్గి, రసం పీల్చే పురుగులు, తెగుళ్ల బెడద ఎక్కువైనందున వీటి నివారణకు పంటకాలంలో కనీసం 5-8 సార్లు పురుగు మందులను పిచికారి చేయాలి.

పచ్చదోమ: వీటి పిల్ల, తల్లి పురుగులు ఆకుల అడుగు భాగంలో చేరి ఆకుల నుంచి రసాన్ని పీలుస్తాయి. ఆకులు మొదట దోనెలుగా ముడుచుకొని లేత పసుపు రంగులోకి మారి అంచులు ఎర్రబడి క్రమేపి ఎండి రాలిపోతాయి. పైరు ఎదుగుదల క్షీణించి మొగ్గలురాక దిగుబడి తగ్గుతుంది. పైరు లేతదశ నుంచి పంట చివరి దశవరకు ఈ పురుగు ఆశిస్తుంది. ఆకులపై నూగు తక్కువ ఉన్న పత్తి రకాల్లో ఎక్కువగా ఆశిస్తుంది. వర్షపాతం, మబ్బులతో కూడుకున్న వాతావరణంలో ఈ పురుగు ఎక్కువగా వృద్ధి చెందుతుంది.



పురుగులు రసంపీల్చడంతో ముడుచుకున్న ఆకులు

నివారణ చర్యలు

★ పచ్చ దోమను తట్టుకునే నూగు ఎక్కువగా ఉన్న బీటీ వంగడాలను ఎంచుకొని సాగు చేయాలి.

★ ఇమిడాక్లోప్రిడ్ లేదా థయామిథాక్సామ్‌తో విత్తనశుద్ధి చేసి విత్తడం వల్ల 30 రోజుల వరకు రసం పీల్చే పురుగులను అరికట్టవచ్చు

★ నత్రజని ఎరువులను సరైన మోతాదులో సకాలంలో వేయాలి. లేకుంటే పురుగుల ఉధృతి పెరుగుతుంది.

★ పత్తిలో అంతరపంటగా పెసర, మినుము, సోయాచిక్కుడు, అలసంద, వంటి పంటలను సాగు చేయడంవల్ల మిత్ర పురుగులు బాగా వృద్ధి చెంది కొంతమేర పచ్చదోమ నియంత్రణకు దోహదపడుతాయి.

★ తొలిదశలో రసాయన మందులను పిచికారి చేయకుండా కాండానికి మందు పూసే పద్ధతి పాటించాలి.

★ కాండానికి మందు పూత మూడు సార్లు అనగా 30, 45 రోజులలో మోనోక్రోటోఫాస్, నీరు 1:4 నిష్పత్తిలో 60 రోజుల వయస్సులో ఇమిడాక్లోఫ్రిడ్, నీరు 1:20 నిష్పత్తిలో వాడాలి. కాండానికి మందు పూత పద్ధతి ద్వారా పచ్చదోమను ఎటువంటి పురుగు మందులు చల్లకుండా 70-80 రోజుల వరకు అదుపు చేయవచ్చు.

★ 5 శాతం వేపగింజల కషాయం లేదా వేపనూనె 5 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.


★ పచ్చదోమకు ఎర పంటగా బెండను అక్కడక్కడ వేయాలి.

★ పత్తి పంట చుట్టూ జొన్నను రక్షణ పంటగా 2-3 వరుసలలో ఒత్తుగా వేయాలి.

★ మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ఫిప్రోనిల్ 2 మి.లీ. లేదా ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.25 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, దుగ్గొండి

పెసర సాగులో యాజమాన్యం



చిత్త పురుగు తొలిచిన ఆకులు

వర్షాధారం కింద పెసర సాగు చేసిన రైతులు వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు ఒకటి, రెండు నీటి తడులను ఇవ్వాలని మహబూబ్‌నగర్ ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రామకృష్ణ సూచించారు.

పెసరకు 20-25 రోజులకు ఒక తడి ఇవ్వాలి. మళ్లీ 40-45 రోజులకు ఒకసారి తేలికపాటి తడులు అందించాలి. పెసరకు తామర పురుగు, చిత్త పురుగు, తెల్లదోమ ఆశించవచ్చు. ఒక్కోసారి పొగాకు లద్దెపురుగు ఆశించవచ్చు. చిత్తపురుగులు పైన ఉండే రెండు ఆకులను ఆశిస్తాయి. వీటి బెడద ఎక్కువగా ఉన్నప్పుడు నివారించకపోతే 80 శాతం మొక్కలు ఈ దశలోనే చనిపోతాయి. నివారణకు 2.5 మి.లీ. క్లోరిఫైరిఫాస్ లేదా 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా ఎసిఫేట్ పిచికారి చేయాలి.

★ తామర పురుగుల నివారణకు 1.5 మి.లీ., ఫిప్రోనిల్ లీటరు నీటికి కలిపి పైరుపై పిచికారి చేయాలి. ఈ పురుగులు తొలిదశలో లేత ఆకులపై వృద్ధి చెంది ఆకుల ఆడుగు నుండి రసాన్ని పీలుస్తాయి. వీటివల్ల ఆకు ముడత వైరస్ వ్యాప్తి చెందుతుంది. తెల్లదోమ నివారణకు 2 మి.లీ. మిథైల్ డెమెటాన్ పిచికారి చేయాలి. ఈ పురుగులు ఆకుల్లోని రసాన్ని పీలుస్తాయి. అంతే కాకుండా ఎల్లో మొజాయిక్ వైరస్ వ్యాధిని వ్యాపింపచేస్తాయి. పొగాకు లద్దెపురుగుల నివారణకు లింగాకర్షణ బుట్టలను ఉపయోగించాలి. ఎకరాకు ఎన్‌పివి 200 ఎల్.ఇ ద్రావణాన్ని సాయంకాలం పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ (వ్యవసాయం)

అమలు కావాల్సిన మెనూ ఇది...

సోమవారం
కోడిగుడ్డు, పప్పుచారు

మంగళవారం
కూరగాయల కూర, రసం

బుధవారం
ఆకుకూర పప్పు, కోడిగుడ్డు

గురువారం
సాంబారు, ఆకు కూర

శుక్రవారం
కూరగాయల కూర, కోడిగుడ్డు, రసం

శనివారం
ఆకుకూర పప్పు, సాంబారు



మధ్యాహ్న భోజనం లెక్క పక్కాగా..

- ● నిత్యం సర్కారుకు సమాచారం
- ● నమోదుకు దూరంగా కొత్తగా ఏర్పడిన మండలాలు
- ● సంఖ్యలో పారదర్శకతపై అనుమానాలు

భువనగిరి టౌన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు పరుస్తోంది. మధ్యాహ్న భోజనం అమలులో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు విద్యాశాఖ చేపడుతున్న చర్యలతో క్షేత్ర స్థాయిలో పేద విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతోంది. విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు సన్న బియ్యంతో భోజనాన్ని సమకూరుస్తున్న ప్రభుత్వం పథకం అమలులో అక్రమాల నియంత్రణకు నిత్యం విద్యార్థుల హాజరు వివరాలను ఫోన్ నెంబర్ 15544 ద్వారా సేకరిస్తోంది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకాన్ని వినియోగించుకున్న వారి సంఖ్య రాష్ట్ర స్థాయిలో ఎప్పటికప్పుడు నమోదవుతోంది. నిత్యం ఈ వివరాలను పంపే బాధ్యతను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అప్పగించింది. కొన్ని పాఠశాలలు మినహా అత్యధిక పాఠశాలల నుంచి సమాచారం. రాష్ట్ర స్థాయి అధికారులకు సంక్షిప్త సందేశం ద్వారా చేరుతోంది. ఈ విషయంలో యాదాద్రి భువనగిరి జిల్లా రాష్ట్రంలో ప్రతి నెలా రెండు, మూడు స్థానాలను కైవసం చేసుకుంటుండటం గమనార్హం.

★ జిల్లాలో మధ్యాహ్న భోజనం అమలులో ఉన్న పాఠశాలల సంఖ్య: 679
★ ఆయా పాఠశాలల్లో పథకాన్ని వినియోగించుకుంటున్న విద్యార్థుల సంఖ్య: 37,572 ★ నిత్యం పథకం అమలుకు అవుతున్న ఖర్చు సుమారు: రూ. 1.68 లక్షలు

పథకం అమలు ఇలా...

ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకంలో అక్రమాలను అరికట్టేందుకు రాష్ట్ర విద్యాశాఖ ఏడాదిగా నిత్యం పాఠశాలలో భోజనం తింటున్న విద్యార్థుల వివరాలను చరవాణి ద్వారా సంక్షిప్త సమాచారం రూపంలో సేకరించే ప్రక్రియ చేపట్టింది. ప్రధానోపాధ్యాయులు నిత్యం భోజనం చేసే విద్యార్థుల వివరాలను సంక్షిప్త సమాచారం ద్వారా అందించాలి. కానీ జిల్లాలోని కొందరు ఈ బాధ్యతను విస్మరిస్తున్నారని, మరికొందరు విద్యార్థులు లేకున్నా ఉన్నట్లు చూపిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 692 ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలులో ఉంది. నిత్యం సుమారు 40 వేలకుపైగా మంది భోజనం చేసే జాబితాలో నమోదై ఉన్నారు. జిల్లాల పునర్విభజన తదుపరి కొత్త మండలాల్లోని పాఠశాలలు రాష్ట్ర స్థాయిలో నమోదు కాలేదు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 679 పాఠశాలలు ఉన్నాయని, ఆయా పాఠశాలల్లో 37,572 మంది విద్యార్థులు మధ్యాహ్న భోజన పథకాన్ని వినియోగించుకుంటున్నారని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నివేదికలు పంపిస్తున్నారు. నిత్యం సుమారు 50 నుంచి 60 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్న భోజన పథకం వివరాలను సంక్షిప్త సందేశాల ద్వారా పంపడం లేదని సమాచారం.

మార్గదర్శకాలు ఇవీ..

★ విద్యార్థులకు పౌష్టికాహారం అందే విధంగా ప్రధానోపాధ్యాయులు చర్యలు చేపట్టాలి.
★ మధ్యాహ్న భోజనంలో ఏజెన్సీ నిర్వాహకులు నాణ్యమైన పదార్థాలను ఉపయోగించేలా ప్రధానోపాధ్యాయులు, కమిటీ సభ్యులు పర్యవేక్షించాలి.
★ ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం వివరాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి బోర్డుపైన నమోదు చేయాలి. ప్రభుత్వం నిర్ణయించిన ఆహారపట్టిక (మెనూ) ప్రకారం భోజనం అందించాలి.
★ వారానికి మూడు రోజులు కోడిగుడ్డు ఇచ్చేలా ఏజెన్సీ నిర్వాహకులతో ప్రధానోపాధ్యాయులు లిఖిత పూర్వకంగా ఒప్పందం చేసుకోవాలి. మధ్యాహ్న భోజనాన్ని పాఠశాల సిబ్బంది రుచి చూసిన తర్వాతనే విద్యార్థులకు అందించాలి.
★ భోజనం తయారీ నాణ్యతగా ఉండేలా కమిటీ సభ్యుల నిరంతర పర్యవేక్షణ ఉండాలి.
★ విద్యార్థులు తాగే నీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలి. మధ్యాహ్న భోజనం చేసే విద్యార్థుల ఆధార్ సంఖ్యను నమోదు చేయాలి. మధ్యాహ్న భోజన అమలులో పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలి.
★ విద్యార్థుల సమక్షంలో బియ్యం తూకం వేసి రిజిస్టర్‌లో నమోదు చేయాలి.



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

మధ్యాహ్న భోజన రిజిస్టర్‌ను తప్పనిసరిగా నిర్వహించాలి. ప్రతినెల ఎనిమిదో తేదీ లోగా నిర్వాహకులు బిల్లుల చెల్లింపులు జరిగేలా చర్యలు చేపట్టాలి.

భోజనం చేసే వారి సంఖ్య పెరిగింది

రోహిణి, జిల్లా విద్యాశాఖాధికారిణి, యాదాద్రి భువనగిరి



ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం చేసే విద్యార్థుల సంఖ్య పెరిగింది. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల విశ్వాసం పెరిగింది. దీంతో గతంలో కన్నా ప్రవేశాల సంఖ్య పెరిగింది. ప్రతిరోజు సంక్షిప్త సందేశాల ద్వారా సమాచారం అందిస్తుండటంతో పథకం అమలులో పారదర్శకత పెరిగింది. ప్రతి నెలా సంక్షిప్త సమాచారం పంపడంలో రాష్ట్రంలోనే జిల్లా అగ్రగామిగా నిలుస్తుంది.

పండ్ల తోటల పెంపకంపై మొగ్గు చూపాలి

ఉద్యాన శాఖ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ ప్రేమ్‌సింగ్

భువనగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు పండ్ల తోటలపై మొగ్గు చూపాలని ఉద్యానవన శాఖ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ ప్రేమ్‌సింగ్ అన్నారు. గురువారం మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలోని ఓ రైతు తోటలో రైతులకు ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మామిడి చెట్టు కొమ్మలను కింది భాగం నుంచి కత్తిరించడం వల్ల చెట్టు ఏపుగా పెరిగి దిగుబడి అధికంగా వస్తుందన్నారు. పండ్ల తోట పెంపకంలో మెలకువలపై ఎప్పటికప్పుడు అధికారులను సంప్రదించి తగిన సూచనలు, సలహాలు తీసుకోవాలని కోరారు. పండ్ల తోటల రైతులకు విత్తనాలను ఉద్యానవన శాఖ ద్వారా ఉచితంగా అందజేస్తామని చెప్పారు. జిల్లా అధికారి సురేష్ మాట్లాడుతూ పండ్ల తోటలో చెట్ల మధ్య స్టైలోహెమట గడ్డి విత్తనాలను విత్తుకోవాలని సూచించారు. తద్వారా భూమిలో నత్రజని శాతం పెరగడంతో పాటు పశులకు శుద్ధమైన పశుగ్రాసం లభిస్తుందన్నారు.



ఆకాశానికి మబ్బుల ఛత్రం

మునుగోడులో ఆకాశంపై కమ్మేసిన మబ్బు

మునుగోడులో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికే వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటాయి. ఉన్న కొద్ది పాటి నీళ్లకు 24 గంటల విద్యుత్తు కారణంగా బోరు బావుల్లో నీళ్లు తగ్గి వరి చేళ్లు ఎండిపోతున్నాయి. నీరందక పుడమి తడారి నెర్రలు బారుతున్నాయి. వరుణుడిపై భారమేసి అప్పులు తెచ్చి సాగు చేసిన రైతన్నలకు కన్నీళ్లే మిగులుతున్నాయి. నిత్యం ఆకాశం నిండా మేఘాలు కమ్ముకుంటున్నాయే తప్ప అంతగా వర్షాలు పడటం లేదు.

– మునుగోడు, న్యూస్‌టుడే